నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 34.3°
కనిష్ఠం 13.3°

కరీంనగర్

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntkarimnagar.com పేజీలు : 20

ఎగువన తోడేస్తున్నరు!

.. 17లో

- ఎస్సారెస్పీ నీటి సరఫరాపై పర్యవేక్షణలోపం
- కాకతీయ కాలువ వెంట మోటార్ల వినియోగం
- అక్కడక్కడా నీటి మళ్లింపు
- నేటికి దిగువ కాలువలకు చేరని నీరు
- కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల రైతుల్లో ఆందోళన
- ఎమ్మెల్యేలు గంగుల, మనోహర్‌రెడ్డి అప్రమత్తం
- విషయం మంత్రి ఈటల దృష్టికి.. సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి
- ఎవరి వాటా వాళ్లకు వచ్చేలా చూడాలి : కమలాకర్



యాసంగి సాగు కోసం ఎస్సారెస్పీ నుంచి విడుదల చేస్తున్న నీటిని ఎగువన నిబంధనలకు విరుద్ధంగా తోడేస్తున్నారు. కొన్నిచోట్ల కాకతీయ కెనాల్‌కు మోటార్లు పెట్టి గుంజేస్తోంటే, మరికొన్ని చోట్ల అక్రమంగా మళ్లిస్తున్నారు. ఫలితంగా దిగువకు నీళ్లు రాక ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతుండగా, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, మనోహర్‌రెడ్డి అప్రమత్తమయ్యారు. వెంటనే జిల్లా మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి, పరిస్థితిని వివరించారు. ఎవరి వాటా వాళ్లకు వచ్చేలా చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం వెంటనే ఉమ్మడి జిల్లాలోని ఆయకట్టు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

- కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ



కడుపు నిండా తిండి..



బాలికా విద్యకు రాష్ట్ర సర్కారు మరింత ప్రోత్సాహం

- కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో సరికొత్తగా మెనూ
- రోజుకు ఐదు సార్లు బలవర్ధక ఆహారం
- 15వస్తువులతో నేరుగా కాస్మొటిక్స్ కిట్స్
- జిల్లాలో 3,720 విద్యార్థినులకు ప్రయోజనం

4

బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర సర్కారు, కస్తూర్బా, మోడల్ స్కూళ్ల విద్యార్థినులకు బలవర్ధక ఆహారం అందిస్తున్నది. ఇన్నాళ్లు అందించిన మెనూ సరికొత్తగా మార్చి, రోజుకు ఐదుసార్లు పౌష్టికాహారం పెడుతున్నది. ఈ నెల ఒకటి నుంచే అమలు చేస్తుండగా, జిల్లాలో 3,720 మందికి ప్రయోజనం కలుగుతున్నది. - కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

నేటి నుంచే దిగువకు నీరు

- ఎల్‌ఎండీ నుంచి ఆన్‌అండ్ ఆఫ్ పద్ధతిలో విడుదల
- లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- నీటిని వృథా చేయవద్దని రైతులకు అధికారుల సూచన



తిమ్మాపూర్: ఎల్‌ఎండీ నుంచి నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తున్న ఎస్సారెస్పీ అధికారులు

ఎల్‌ఎండీ దిగువకు నేటి నుంచి నీరు విడుదల కానున్నది. 8 రోజుల ఆన్, 7 రోజుల ఆఫ్ పద్ధతిలో వదలనుండగా, లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందనున్నది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా నీటి విడుదలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారయంత్రాంగం, నీటిని వృథా చేయవద్దని రైతులకు సూచిస్తున్నది.

- తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ 4



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి 5

ఓర్వలేకనే ఆరోపణలు

- ఆదరణ చూసి తట్టుకోలేక పోతున్న కాంగ్రెస్ శ్రేణులు
- మేలు చేసే పథకాలను విమర్శించడం హేయం
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి ధ్వజం

కష్టాన్ని గుర్తించిన సీఎం

- ప్రత్యేక చొరవతోనే విద్యుత్ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం
- టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్
- స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వడంపై హర్షం
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం 5



కరీంనగర్: ఎస్‌ఈ కార్యాలయ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు


మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి


ప్రతిజ్ఞ చేస్తున్న మందుబాబులు

తాగి వాహనాలు నడిపితే జైలుకే

- సీపీ కమలాసన్‌రెడ్డి
- మందు బాబులకు కౌన్సెలింగ్

కరీంనగర్ క్రైం: తాగి వాహనం నడుపుతూ దొరికిన వారిని జైలుకు పంపుతామని సీపీ కమలాసన్‌రెడ్డి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన మందు బాబులు, బాలలకు కుటుంబసభ్యుల సమక్షంలో మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తాగి వాహనాలు నడిపితే పోలీసులకు దొరుకుతామని తెలిసి కూడా కొందరు రోడ్లపైకి రావడం సరికాదన్నారు. తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని వివరించారు. ప్రమాదాల నియంత్రణ కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్‌లు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. కమిషనరేట్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 850 మందికి జైలుశిక్ష పడినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు దొరికితే సంబంధిత శాఖలు, సంస్థలకు సమాచారం తెలియజేస్తామనీ, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ హ్యాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ద్వారా స్టేషన్‌కు రాకుండానే ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం మందు బాబులతో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాని వ్వమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు తుల శ్రీనివాసరావు, మహేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్కార్ట్ నిర్వహణలో పారదర్శకం

కరీంనగర్ క్రైం: వివిధ నేరాలు చేసిన నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగుతుందని సీపీ కమలాసన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణలో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. వివిధ రకాల నేరాల్లో నిందితులకు ప్రభుత్వం తరపున పోలీస్‌శాఖ వాహనాల్లోనే న్యాయస్థానాలకు తరలిస్తామని పేర్కొన్నారు. కొందరు పోలీస్‌శాఖ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగేలే ప్రయత్నంలో చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


తిరుపతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్లు

తిమ్మాపూర్/గన్నేరువరం రూరల్: మండలంలోని నుస్తులాపూర్ గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గన్నేరువరం మండలం జంగపెల్లి గ్రామానికి చెందిన సిలువేరి తిరుపతి (42) స్థానిక 'శ్రీమణి' పాఠశాల కరస్పాండెంట్‌తోపాటు తనకున్న వాహనం (మహీంద్ర మ్యాజిక్) నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా అల్లునూర్ శివారులోని ఓ పత్రికా కార్యాలయంలోంచి దినపత్రికలను తన వాహనంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు తీసుకెళ్తున్నాడు. నుస్తులాపూర్ సమీపంలోని పశువైద్యశాల వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. తిరుపతి రెండు కాళ్లు స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయి నుజ్జు నుజ్జు అయ్యాయి. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది, స్థానికులు వచ్చి వాహనంలోంచి బయటికి తీసి చికిత్స కోసం కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. కాగా కొద్ది సేపటికే తిరుపతి మృతిచెందాడు. మృతుడికి భార్య నిర్మల, ముగ్గురు కూతుళ్లు విజయలక్ష్మి, హర్షిత, రూపిణి ఉన్నారు. ఇటీవలే పెద్ద కూతురు వివాహం చేయగా, మిగితా ఇద్దరు చదువుకుంటున్నారు. నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.


తిరుపతి (ఫైల్)

జంగపెల్లిలో విషాదం

అందరితో కలిసి మెలిసి ఉండే తిరుపతి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపంగా ఉమ్మడి బెజ్జంకి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు. అంత్యక్రియలకు ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

లారీ, బస్సు ఢీ


- తప్పిన పెను ప్రమాదం
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు


దెబ్బతిన్న బస్సు

మానకొండూర్ రూరల్: మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామంలో కరీంనగర్-వరంగల్ రాజీవ్ రహదారిపై మంగళవారం లారీ, బస్సు ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ నుంచి వరంగల్ వైపు లారీ వెళ్తుండగా వెనుక కరీంనగర్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెళ్తున్నది. చెంజర్ల వద్దకు వెళ్లగానే లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో బస్సు ఢీకొట్టింది. బస్సులోని ప్రయాణికులు ఒక్కసారికి కుదుపునకు గురయ్యారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు ముందు భాగంలో దెబ్బతింది. బస్సు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కండక్టర్ ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించారు. సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు.

చేపల మృతి

సిరిసిల్లటౌన్: వేములవాడ మండలం అగ్రహారం శివారులోని కందులోనుకుంట చెరువులో చేపలు మృతిచెందాయి. మంగళవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లిన గంగపుత్రులకు చేపలు చనిపోయి ఉండడాన్ని గమనించి, సంఘం నేతలకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని పరిశీలించగా, చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యశాఖ జిల్లా అధికారి అంజయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు రూ.70 వేల విలువైన చేపలు మృతి చెందాయని, గంగపుత్రుల జీవనోపాధిని దెబ్బతీసేందుకే కొందరు వ్యక్తులు ఇలా చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.


మృతిచెందిన చేపలను పరిశీలిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య


అనూష మృతదేహం

రామడుగు: కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన రామడుగు మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ నరేశ్‌రెడ్డి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఈరల్ల అనూష(15) స్థానిక 'ఆదర్శ' పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. కాగా అనూష కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ పాఠశాలకు సక్రమంగా వెళ్లడం లేదు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై సోమవారం ఇంటి డాబాపైకి వెళ్లి అక్కడే ఉన్న పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో పడిపోగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనూష తండ్రి బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉరేసుకొని యువకుడి..

మానకొండూర్ రూరల్: ఉద్యోగం రాదేమోననే బెంగతో మనస్తాపానికి గురైన యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మానకొండూర్ మండలం ఖాదరగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సీత రాధ-రాజయ్య దంపతులకు ఇద్దరు కుమారులు. రాజయ్య మృతిచెందగా తల్లి పిల్లలను పోషించింది. పెద్ద కుమారుడు ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. చిన్న కుమారుడు సీత శివకుమార్(25) బీఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఉద్యోగం రాదేమోనని మనస్తాపానికి గురై సోమవారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత ఉరేసుకున్నాడు. తెల్లవారుజామున నిద్ర లేచి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. కాగా కొద్ది రోజులుగా శివకుమార్ మానసిక పరిస్థితి బాగా లేదని కుటుంబ సభ్యులు చెప్పినట్లు సీఐ తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.


శివకుమార్ (ఫైల్)

భర్త వేధింపులు తాళలేక..

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంపుల సుమలత(25) భర్త వేధింపులు తాళలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిగురుమామిడి మండలం బొమ్మపల్లి గ్రామానికి చెందిన సుమలతకు చల్లూరు గ్రామానికి చెందిన గుంపుల గట్టయ్య అలియాస్ నవీన్‌తో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. నవీన్ నిత్యం తాగి వచ్చి సుమలతను దూషించడంతో పాటు కొట్టేవాడు. దీంతో మనస్తాపానికి గురై సోమవారం రాత్రి 10 గంటలకు ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి మంటలు ఆర్పారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం వరంగల్‌లోని ఎంజీఎంకు 108 వాహనంలో తరలిస్తుండగా మానకొండూర్ శివారులోకి వెళ్లగానే మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతురాలి చెల్లెలు పిల్లి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కృష్ణారెడ్డి తెలిపారు.


సుమలత మృతదేహం

వృద్ధుడి బలవన్మరణం

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు కడుపు నొప్పి భరించలేక మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. పోలంపల్లి గ్రామానికి చెందిన దీకొండ నర్సయ్య (70) అనే వృద్ధుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకున్నా నయం కాలేదు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి కడుపునొప్పి తీవ్రం కావడంతో భార్య కొమురవ్వ మందులు ఇప్పి కూలీ పనికి వెళ్లింది. కడుపునొప్పి తీవ్రం కావడంతో ఇంటి సమీపంలోని ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పనికి వెళ్లి వచ్చే సరికి నర్సయ్య మృతిచెంది ఉన్నాడు. కొమురవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండీ హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌రెడ్డి తెలిపారు.

యువతి అదృశ్యం

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాటిపల్లి మానస(19) అదృశ్యమైనట్లు యువతి తండ్రి తాటిపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. గత నెల 23న మానస హైదరాబాద్‌లోని వసతి గృహంలో ఉంటానని ఇంట్లో చెప్పి వెళ్లినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల అనంతరం ఆమె సెల్ ఫోన్ స్విచాఫ్ చేసిందనీ, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వెళ్లినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపద్దు

- ఉల్లంఘిస్తే జైలుకు పంపుతాం
- సీపీ కమలాసన్‌రెడ్డి
- మందుబాబులు, మైనర్లకు కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం: 'మద్యం తాగి వాహనాలు నడపద్దు.. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు.. ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దు..నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం' అంటూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఉద్బోధించారు. మంగళవారం కమిషనరేట్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మందు బాబులు, మైనర్లకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులవుతున్నారని చెప్పారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి తమ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకే డ్రంక్ అండ్ డ్రైవ్‌లు కొనసాగిస్తున్నామని చెప్పారు. కమిషనరేట్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 850 మందికి జైలుశిక్షలు పడ్డాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు పట్టుబడితే సంబంధిత శాఖలు సంస్థలకు సమాచారం తె లియజేస్తామనీ, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హ్యాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల కోసం స్టేషన్‌కు వచ్చే అవసరం లేదన్నారు. అనంతరం మద్యం తాగి వాహనాలు నడిపుతూ పట్టుబడిన మందు బాబులతో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కానివ్వమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు తుల శ్రీనివాస్‌రావు, మహేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, సదానందం పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మందుబాబులు, మైనర్లు

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



చెక్కు అందజేస్తున్న యజమాని

కరీంనగర్ క్రైం: 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ సీసీ కెమెరా ఏర్పాటులో భాగస్వాములయ్యేందుకు తెలంగాణ వైన్స్ యజమాన్యం ముందుకు వచ్చింది. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 50వేల విరాళం ఇవ్వాలని నిర్ణయించుకొని సంబంధిత చెక్కును మంగళవారం సీపీ కమలాసన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీపీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, సీఐ మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

7న ముగ్గుల పోటీలు

కరీంనగర్ కల్చరల్: పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉదయం 11 గంటలకు పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ముగ్గుల పోటీ నిర్వహించ నున్నట్లు పద్మనాయక వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రవీణ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 6లోగా కల్యాణ మండపంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఫీజు, స్కాలర్‌షిప్‌లకు రూ.20 కోట్లు మంజూరు

కలెక్టరేట్: జిల్లాలోని బీసీ విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్‌ల చెల్లింపునకు ప్రభుత్వం రూ. 20 కోట్లు మంజూరు చేసినట్లు తెలంగాణ స్టేట్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేశిపెద్ది శ్రీధర్‌రాజు మంగళవారం తెలిపారు. గత నవంబర్ 14న రూ.30 కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు విద్యార్థులు రుణపడి ఉంటారని చెప్పారు. ఫీజు బకాయిల పేరిట విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్



కలెక్టరేట్: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్

కలెక్టరేట్: తెలంగాణ ప్రొహిబిషన్, ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్‌నేత పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన 2018 సంత్సర క్యాలండర్‌ను మంగళవారం ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీ రాజలింగం, బీర్‌పూర్ సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు సంఘటితంగా సమస్యలను అధిగమించాలని సూచించారు. టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు సుద్దాల రాజయ్యగౌడ్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్ల అసోసియేషన్ నేతలు, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్లు జగన్‌మోహన్, కే మహేశ్‌బాబు, డీ గోపాల్ రావు, సయ్యద్ మున్వరొద్దీన్, పీ కరుణాకర్, లతీఫొద్దీన్ అహ్మద్, దామోదర్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, బోనాల నర్సయ్య, హఫీజ్ సిద్దిఖీ, యూసుఫ్, రాజేందర్, గంగయ్య, సయ్యద్ ఇబ్రహీం, కుంటయ్య, భిక్షపతి, ఆగయ్య, ఖయ్యూం, మాధవరెడ్డి, బీ శంకర్, ఇస్తారి పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణలో భాగస్వాములు కండి..

కరీంనగర్ హెల్త్ : ఆరోగ్య తెలంగాణలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు భాగస్వాములు కావాలని మేయర్ రవీందర్‌సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాల యంలో ఉద్యోగ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మా ట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు. కేసీఆర్ కలలుగంటున్న ఆరోగ్య తెలంగాణ కల సాకారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అఫ్తాబ్ అహ్మద్‌ఖాన్, ఎన్ శ్రీనివాస్‌కర్ణలు మా ట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో తమ సంఘం తరుపున సహాయ సకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కళావతి, చంద్రమౌళి, తిరుమల, రవీందర్, సుష్మ, రాజునాయక్, రమణా ప్రసాద్, చంద్రమౌళి, రోజా, మురళీధర్, జయశీల, కల్పన, విజయలక్ష్మి, సాంబయ్య, రాజన్న, రమణ, హఫీజ్, శివకృష్ణ ఉన్నారు.

మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం..

కలెక్టరేట్: తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ అధ్యక్షురాలు తుల ఉమ ఆవిష్కరించారు. మంగళవారం జడ్పీ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిం చి మాట్లాడారు. ఈ ఏడాది ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌రావు, రాజిరెడ్డి, గౌరవాధ్యక్షుడు ఖాజామొయినొద్దీన్, జడ్పీటీసీ లచ్చిరెడ్డి, మంగారపు మహేందర్, సుదర్శన్‌రావు, వరప్రసాద్, సంపత్, రవి, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

ముకరంపుర: కరీంనగర్ జిల్లా ఆల్ ప్రైవేట్ కారు డ్రైవర్స్ యూనియన్ క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో లేబర్ కమిషనర్ ఎం నీలిమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు గుడికందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పున్నం రవి మాటాడారు. జిల్లాలో పని చేస్తున్న ప్రైవేట్ డ్రైవర్లకు కార్మిక చట్టం ప్రకారం వేతనాలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. దండు నరసింహస్వామి, పైడిపాల రాజేశం, ఉపేందర్, వెంకన్న, రమేశ్, సంతోశ్, సతీశ్, ఉదయ్, సత్యనారాయణ, గౌస్, వెంకటి, రవి, చందు పాల్గొన్నారు.



కలెక్టరేట్: మినిస్టీరియల్ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తుల ఉమ



హెల్త్: వైద్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్‌జీవోస్ నాయకులు

కలెక్టరేట్: కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టీఎన్‌జీవోస్ జిల్లా నేతలు కలెక్టర్, సీపీ కమలాసన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కలెక్టర్ కేక్ కట్ చేసే కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, కాళీచరణ్‌గౌడ్ పాల్గొన్నారు. కలెక్టర్‌కు స్వీట్ తినిపించారు. కలిసిన వారిలో టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం నేతలు సుద్దాల రాజయ్యగౌడ్, సంగెం లక్ష్మణ్‌రావు, జిల్లా నేతలు వీ రవీందర్, నాగరాజు, శంకరయ్య, రవీందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి నూగూరి సుధీర్, లక్ష్మి, శారద, అమరేందర్‌రెడ్డి, మామిడి రమేశ్, కిషన్, ముత్తయ్య ఉన్నారు.

ఆడిట్ ఉద్యోగులు..

జిల్లా ఆడిట్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ జోయల్ ఆధ్వర్యంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఆడిట్ జిల్లా అధికారి రంజిత చకిలె, ఆడిట్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర సహ అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం కిషన్, విక్టోరియారాణి, సుజాత, రాజేశ్వర్‌రావు, తిలక్, రవి, పవన్, సాంబయ్య ఉన్నారు.

దుస్తుల పింపిణీ..

కొత్త సంవత్సరం సందర్భంగా ఆడిట్ జిల్లా కార్యాలయంలో పని చేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులకు జిల్లా ఆడిట్ అధికారి రంజిత చకిలె దుస్తు లు, చీరలు పంపిణీ చేశారు. ఆడిట్ ఉద్యోగు ల అ సోసియేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ జోయల్ దు స్తులను కొనుగోలు చేసి ఇచ్చినట్లు అసోసియేషన్ రాష్ట్ర సహ అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ సర్ఫరాజ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఆడిట్ ఉద్యోగులు

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శుల నియామకం

హౌసింగ్‌బోర్డుకాలనీ: యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులుగా షైబాజ్ ఉల్లాఖాన్, సయ్యద్ సద్దాం హుస్సేన్‌లను నియమించినట్లుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, అనిల్‌కుమార్‌యాదవ్, సర్దార్‌ఖాన్, అబ్దుల్‌రహమాన్, నాగి శేఖర్, సుధీర్‌రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు.



షైబాజ్ ఉల్లాఖాన్



సద్దాం హుస్సేన్

కడుపు నిండా తిండి..


కస్తూర్బా విద్యాలయంలో భోజనం చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

- బాలికల విద్యకు మరింత ప్రోత్సాహం
- కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో మారిన మెనూ
- ప్రతి రోజూ ఐదు సార్లు బలవర్ధక ఆహారం
- జిల్లాలో 3,720 విద్యార్థినులకు ప్రయోజనం


కాస్మోటిక్స్ కిట్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలు(కేజీబీవీ), మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాల్లో మెనూను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మార్చి వేసింది. ఈ పాఠశాలల్లో చదువుతున్న బాలికలు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో మంచి ఆహారాన్ని అందించాలని సంకల్పించిన ప్రభుత్వం ఈ నెల ఒకటి నుంచి ఆహార పట్టికలో అనేక మార్పులు తెచ్చింది. కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో వసతి పొందుతున్న బాలికలకు ప్రతిరోజూ ఐదుసార్లు ఆహారం అందించే విధంగా మెనూను అమలు చేస్తోంది. బ్రేక్‌ఫాస్ట్ మొదలు మధ్యాహ్న, రాత్రి భోజనంలోనూ అనేక మార్పులు తెచ్చింది. గతంలో బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి రోజు కిచ్‌డీ, బగారా రైస్ వంటివి ఇచ్చేవారు. మధ్యాహ్న భోజనంలో వారంలో ఒక రోజు మాత్రమే గుడ్డు ఇచ్చే వారు. 2, 4వ ఆదివారం మాత్రమే చికెన్ వడ్డించే వారు. నెలలో పరిమితంగా పండ్లు ఇచ్చే వారు. రాత్రి భోజనం కూడా పరిమితంగా ఉండేది. ఇపుడు పూర్తిగా మార్చిన మెనూతో నిరుపేద బాలికలకు మంచి ఆహారం లభిస్తోంది.

తిన్నవారికి తిన్నంత భోజనం

ప్రస్తుతం మారిన మెనూ ప్రకారం ప్రతీ రోజు బ్రేక్ ఫాస్ట్‌లో వారంలో మూడు రోజులు ఇడ్లీ, ఉప్మా, తడిపిన అటుకులు ఇస్తున్నారు. ఉదయం పాలు, నెలలో 8 రోజుల్లో బూస్ట్, హార్లిక్స్, బోర్న్ విటా మిగతా 22 రోజులు రాగి మాల్ట్ బెల్లంతో కలిపి ఇస్తున్నారు. బాలికల్లో రక్త హీనత, ఐరన్ లోపం లేకుండా ఈ ఆహారం అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనంలో ప్రతీ ఆదివారం, 2, 4వ బుధవారం మాంసాహారం ఉండేలా మెనూను రూపొందించారు. నెలలో 1, 2, 5వ ఆదివారాల్లో చికెన్, 2, 4వ ఆదివారం మటన్ పెట్టేలా మెనూలో పొందుపర్చారు. రాత్రి భోజనంలో ప్రదా 2, 4వ బుధవారాలు చికెన్ వడ్డిస్తున్నారు. ప్రదా ఆదివారం బగాని రైస్ పెడుతున్నారు. ఆదివారం మినహా ప్రతి రోజూ భోజనంలో నెయ్యి వడ్డిస్తున్నారు. బుధవారం మినహా ప్రదా రోజు ఆహారంలో సీజనల్‌గా వచ్చే ఏదో ఒక పండును కూడా అందిస్తున్నారు. సోమ, మంగళ, గురు, శుక్రవారంలో కోడి గుడ్డు ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో వారంలో తోటకూర, పాలకూర, చుక్కకూర, మెంతి, గొంగూర వంటి ఏదో ఒక ఆకుకూర ప్రతి రోజూ ఉండేలా చూస్తున్నారు. ఆదివారం చికెన్, మటన్ తినని బాలికలకు కుర్మా వడిస్తున్నారు. అలాగే ప్రతీ రోజు ఆలు, వంకాయ, బీట్‌రూట్, క్యారెట్, బెండ, బీర, దోస, పొట్ల వంటి కూరగాయల్లో ఏదో ఒకటి ఉండేలా చూస్తున్నారు. దీంతో పాటు ప్రతి రోజూ రసం, పెరుగు వడ్డిస్తున్నారు.

సాయంత్రం వేళ స్నాక్స్

ప్రతి రోజూ సాయంత్రం 4.30 గంటలకు ఉడికిన బఠానీలు, సెనగలు, పెసళ్లు, బోల్ పేలాలు, అటుకులు, పల్లిపట్టీలు స్నాక్స్‌గా అందిస్తున్నారు. ఇందులో కూడా మొదటి శనివారం గులాబ్‌జాం, రెండో శనివారం సేమియా పాయసం, 3వ శనివారం రవ్వ కేసరి (సిర), 4వ శనివారం ఫ్రూట్‌సలాట్ అందిస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం టీ అందిస్తున్నారు. ఇక రాత్రి భోజనంలో ఎంత తిన్నవారికి అంత అన్నం వడ్డిస్తున్నారు. రకరకాల కూరలు, నూరిన పచ్చడి, సాంబార్, మజ్జికలో ఏదో ఒకటి వారంలో మళ్లీ రాకుండా అందిస్తున్నారు. ప్రతి రోజూ 150 మిల్లీలీటర్ల పాలు, 200 గ్రాముల ఆకు కూరలు, కూరగాయలు, 500 గ్రాముల అన్నం అందేలా చూస్తున్నారు. అలాగే వారంలో ప్రతి బాలికకు 150 గ్రాముల చికెన్, 40 గ్రాముల మటన్ వడ్డిస్తున్నారు. జిల్లాలో 12 కస్తూర్బా పాఠశాల్లో 1,512 మంది, 11 మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో 1,100 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతోంది.

15 రకాల కాస్మొటిక్ వస్తువులు

మెనూతోపాటు ఈ పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థినికి మూడు నెలలకోసారి 15 రకాల కాస్మొటిక్స్‌ను అందిస్తున్నారు. గతంలో ప్రతి విద్యార్థినికి నెలకు రూ.100 చొప్పున అందించే వారు. ఈ నగదును బాలికల తల్లిదండ్రుల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారు. అయితే వీటితో బాలికలకు అవసరమైన కాస్మొటిక్ వస్తువులు కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది కాదు. వీటితో తల్లిదండ్రులు వాళ్ల అవసరాలు తీర్చుకున్న సందర్భాలూ ఉన్నాయి. దీంతో ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి కాస్మొటిక్ కిట్స్ అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బ్రాండెడ్ వస్తువులు అందిస్తున్నది. ఇందులో నాలుగు స్నానపు సబ్బులు, రెండు బట్టల సబ్బులు, 24 షాంపో ప్యాకెట్లు, 175 మిల్లీ లీటర్ల కొబ్బరి నూనె, 50 గ్రాముల ఫేస్ ఫౌడర్, 100 గ్రాముల టూత్ పేస్ట్, ఒక బ్రష్, టంగి క్లీనర్, దువ్వెన, బొట్టు బిల్లలు, రిబ్బెన్లు, హేర్ బాండ్స్, 18 షానిటరీ నాప్‌కిన్లు, దోమల నివారిని, హ్యాండ్ వాష్ ఉన్నాయి.

కాస్మొటిక్ కిట్స్ పరిశీలన

కస్తూర్బా విద్యాలయాల్లో అందించే కాస్మొటిక్ కిట్స్‌ను మంగళవారం కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. సర్వశిక్ష అభియాన్ సెక్టోరల్ అధికారులు జే అనురాధ, పీ రాజభాను చంద్ర ప్రకాశ్ కలెక్టర్‌కు వీటిని చూపించారు. త్వరలోనే కాస్మొటిక్ కిట్స్‌ను విద్యార్థినిలకు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి సూచించారు. ఈ సందర్భంగా సూర్పి మ్యాగజిన్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

నిధుల వివరాలు పంపండి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జోషీ, పాల్గొన్న కలెక్టర్, అధికారులు

- రాష్ట్ర నీటి పారుదలశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోషీ
- జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ : భూసేకరణకు కావాల్సిన నిధుల వివరాలను నిర్ణీత నమూనా ఫారాలలో బుధవారం సాయంత్రం లోగా తెలపాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర నీటి పారుదలశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోసీ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఎస్ఈలతో మాట్లాడారు. జిల్లాల వారీగా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు, ఖర్చు, కావాల్సిన నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫార్మా-1 ద్వారా జిల్లాలకు మంజూరైన నిధులు, ప్రొఫార్మా-2లో ప్రాజెక్టుల వారీగా నివేదిక, ప్రొఫార్మా-3 యుటిలైజేషన్ సర్టిఫికెట్లను బుధవారం సాయంత్రం లోగా తమకు పంపించాలని ఆదేశించారు. జిల్లాకు ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నిధుల నుంచి చేసిన ఖర్చు, సేకరించిన భూమి వివరాలు, మార్చి 31లోగా కావాల్సిన నిధుల గురించి తెలపాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎస్సారెస్పీ ఇంజినీర్లు, ఆర్డీఓ రాజాగౌడ్ పాల్గొన్నారు.

'దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ముకరంపుర : మనుస్మృతిని దహనం చేసిన దళిత విద్యార్థులపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మనుస్మృతిని దహనం చేసిన ఘటనలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత, దళిత విద్యార్థులపై మతవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యూనివర్సిటీలో విద్యార్థులపై దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ దేవి, అనిత, చైతన్య, పద్మజాషా, సత్యవతి, వసీం అహ్మద్, అబ్దుల్లాహ్ ఆసీం, జక్కనపల్లి గణేశ్, గుర్రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దిగువకు నీరు

- ఎల్‌ఎండీ నుంచి ఆన్అండ్‌ఆఫ్ పద్ధతిలో విడుదల
- లక్షా60వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- మంత్రి ఈటల చేతుల మీదుగా విడుదలకు ఏర్పాట్లు
- ఆరుతడి పంటలు వేయాలని రైతులకు అధికారుల సూచన


ఎల్‌ఎండీ రిజర్వాయర్

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : ఎల్ఎండీ రిజర్వాయర్ నుంచి దిగువ ఆయకట్టుకు నేటి నుంచి కాకతీయ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయనున్నట్లు ఎస్సారెస్పీ జీవీసీ-4 ఎస్ఈ శ్రవణ్‌కుమార్, ఈఈ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నీటి విడుదలకు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌తోపాటు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎస్సారెస్పీ ఉన్నతాధికారులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. దిగువన లక్షా 60వేల ఎకరాల ఆయకట్టుకు 8 రోజుల ఆన్, 7 రోజుల ఆఫ్ పద్ధతిన సాగునీరు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఎల్ఎండీ నుంచి కాకతీయ కాలువ ద్వారా మొదట 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి తర్వాత 2500 క్యూసెక్కులకు పెంచుతామని తెలిపారు. అవసరం మేరకు నీటి విడుదలను పెంచడం, తగ్గించడం చేస్తామన్నారు. రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి పెట్టాలని వారు సూచించారు. నీటిని ఇష్టానుసారంగా వృథా చేయవద్దనీ, క్రమపద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు. ఎగువన ఉన్న వివిధ ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడం, యాసంగిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి తక్కువ విస్తీర్ణంలో పంటలు వేసుకుంటే నష్టపోకుండా ఉంటారని తెలిపారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 42.452 టీఎంసీలు, ఎల్ఎండీలో 14.376 టీఎంసీల నీరు ఉన్నట్లు చెప్పారు. కాకతీయ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతులు అక్రమంగా మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడవద్దని ఎస్ఈ, ఈఈ కోరారు. నీటి చౌర్యంతో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందదనీ, దీని వల్ల వారి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులు నీటిని అవసరం మేరకే పొదుపుగా వాడుకుని చివరి ఆయకట్టు రైతులకు సహకరించాలని కోరారు.

ఏర్పాట్లు పూర్తి..

బుధవారం కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదలకు మంత్రి ఈటల రాజేందర్ హాజరవుతున్నందున ఎస్సారెస్పీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా మంగళవారం ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ల వద్ద చిన్న చిన్న మరమ్మతులు నిర్వహించారు.

కార్మికశాఖలో నమోదు చేసుకోవాలి

- అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నీలమ్మ

కమాన్‌చౌరస్తా : కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని దుకాణాలు, వివిధ సంస్థల యజమానులు తమ వ్యాపార సంస్థలను ప్రభుత్వ కార్మిక శాఖ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విధిగా నమోదు చేసుకోవాలని జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (ఏసీఎల్) ఎం నీలమ్మ ఒక ప్రకటనలో ఆదేశించారు. కార్మికుల సంక్షేమం కోసం ఒక్కో కార్మికుడికి రూ.7 చొప్పున కార్మిక సంక్షేమ మండలికి జమచేయాలని సూచించారు. తద్వారా కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేందుకు దోహదపడతాయన్నారు. వ్యాపార సంస్థలు, షాపుల యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల జాబితాను కూడా సమర్పించాలని పేర్కొన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాల వివరాలను వివరించారు. కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.10,000, ప్రసూతి సహాయం కింది రూ.5,000, ఏదైనా దీర్ఘకాలిక వ్యాదులతో బాధపడే కార్మికుడు లేదా అతని కుటుంబ సభ్యులకు రూ.20,000లు, కార్మికుడు ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.20,000, దహన సంస్కారాల కోసం రూ.10,000, అదే విధంగా కార్మికుల పిల్లల చదువులకు రూ.1 వెయ్యి నుంచి రూ. 2 వేల దాకా, అంగవైకల్యం ఉన్న పిల్లలకు రూ.4,000ల చొప్పున ఉపకార వేతనాలను ప్రభుత్వం అందిస్తుందని ఏసీఎల్ నీలమ్మ వివరించారు. ఆయా దుకాణాలు-సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కార్మిక సంక్షేమ మండలి ద్వారా అందించే సంక్షేమ ఫలాలను విధిగా అందజేయాలనీ, దాని కోసం యజమానులు తప్పకుండా వారి సంస్థలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. నమోదై గడువు తీరిన వారు నవీకరణ చేసుకోవాలనీ, ఆదేశాలను పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టెండర్లు పూర్తయ్యేదెన్నడో?

- ‘ఇంజినీరింగ్’పై విమర్శల వెల్లువ
- అధికారుల పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు


కార్పొరేషన్ కార్యాలయం

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: కరీంనగర్ నగరపాలక సంస్థలో చేపడుతున్న అభివృద్ధి పనుల టెండర్ల విషయమై ఇంజనీరింగ్ విభాగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సకాలంలో టెండర్లు నిర్వహించకపోవడం.. పదే పదే రీకాల్స్ చేయడం వివాదం అవుతోంది. అలాగే ప్రతీసారి టెండర్ల నిర్వహణలో నిబంధనలు మార్చుతున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. దీని వల్ల సకాలంలో టెండర్లు పూర్తికాక అభివృద్ధి పనులు పెండింగ్‌లో పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ అధికారుల తీరుపై పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే నగర మేయర్‌కు ఫిర్యాదులు చేశారు. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ రవీందర్‌సింగ్‌తో పాటు, సభ్యులు ఇంజినీరింగ్ విభాగంలోని ఈఈ మోహన్‌కుమార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు కాంట్రాక్టర్ నేతికుంట యాదయ్యతో పాటు పలు సంస్థల కాంట్రాక్టర్లు ఈఈ మోహన్ కుమార్‌పై మేయర్‌తో పాటు, చీఫ్ ఇంజినీరింగ్, సీడీఎంఏ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు సైతం ఫిర్యాదులు చేశారు. టెండర్ల నిర్వహణలో ఆయనకు అనుకూలంగా ఉన్న వారికి అనుగుణంగా నిబంధనలు మార్చుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై స్పందించిన మేయర్ రవీందర్‌సింగ్ ఈఈ మోహన్ కుమార్ హయాంలో జరిగిన అన్ని పనులపైనా విచారణ చేపట్టాలనీ, కాంట్రాక్టర్లు, కార్పొరేటర్లు చేసిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు.

ఆది నుంచీ వివాదాస్పదమే!

ఇంజినీరింగ్ విభాగం తీరుపై ఆది నుంచీ విమర్శలు వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా మూడేళ్ల క్రితం పారిశుధ్య టెండర్లు నిర్వహించగా వీటి నిబంధనలపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయంలో అప్పటి ఎస్‌ఈతో పాటు ఈఈ మోహన్ కుమార్ తీరుపై కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ వివాదంలో అప్పటి ఎస్‌ఈ సరెండర్ అయ్యారు. కాగా ప్రస్తుత టెండర్ల విషయంలోనూ ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. టెండర్లు నిర్వహించిన ప్రతీసారి ఏదో ఒక కొత్త నిబంధనలు తీసుకువస్తున్నారన్న వాదనలూ ఉన్నాయి. సీసీ రోడ్లు, మురికికాల్వలు నిర్మాణంలో ప్రతీసారి టెండర్ నిబంధనలు మార్చాల్సిన అవసరం ఏంటని పలువురు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే నలుగురైదుగురు కార్పొరేటర్లు ఈఈ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా చాంబర్‌లో అలజడి సృష్టించిన సంఘటనలు ఉన్నాయి.

కష్టాన్ని గుర్తించిన సీఎం

- ప్రత్యేక చొరవతోనే విద్యుత్ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం
- టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్
- స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వడంపై హర్షం
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

టవర్‌సర్కిల్: వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాలో విద్యుత్ ఉద్యోగుల కష్టాన్ని సీఎం కేసీఆర్ గుర్తించారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేశారు. నగరంలోని ఎస్‌ఈ కార్యాలయంలో టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు, యూనియన్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ సీఎం ప్రత్యేక చొరవతోనే ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నదన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం సూచనల మేరకు నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు సరఫరా చేసేందుకు విద్యుత్ అధికారులు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ మాధవరావు, డీఈ టెక్నికల్ ఈశ్వరప్రసాద్, ఎస్‌ఏఓ శ్రీనివాస్, ఏఓలు అరవింద్, ఏఏఓడబ్ల్యూ సత్తయ్య, సుల్తాన్, రవి, టీఆర్‌వీకేఎస్ సంఘ నాయకులు ఎస్ మునీందర్, ఎస్ మోహన్‌రెడ్డి, బీ శ్రీనివాస్, ఎస్ రాజలింగం, ఏ ప్రకాశ్, ఎస్‌కే మీర్జాన్, ఎస్ లక్ష్మీనారాయణ, జీ సంజీవ్‌కుమార్, కే తిరుపతి, బీ మారుతి, జీ సురేందర్, కే రాంబాబు, వేణు, యూ రామేశ్వర్, బీ మల్లారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మి, సంధ్యారాణి, పద్మ, సరస్వతి, మణెమ్మ, స్వర్ణలత, రాజవ్వ, అరుణ, కాంతమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాస్‌విజయ్ వర్గీస్

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: తెలంగాణలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపైనే తాము దృష్టి సారించామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాస్‌విజయ్ వర్గీస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న నాయకులతో మాట్లాడి వారి అభిప్రాయాలకు అనుగుణంగా పార్టీని ప్రజల్లోకి తీసుకుపోతామన్నారు. మూడేళ్లుగా కేంద్రం నూతన భారత్ కోసం ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. పేదల ఉపాధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు కోట్ల మందికి కనెక్షన్లు ఇచ్చామని పేర్కొన్నారు. ముద్రా యోజన కింద 7.50 కోట్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రుణాలు ఇచ్చామని తెలిపారు. దేశం ప్రపంచంలో గొప్ప ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నదని చెప్పారు. మూడున్నరేళ్లుగా కేంద్రంలో అవినీతిరహిత పాలన అందుతుందని పేర్కొన్నారు. పీఎం మోదీ చేపడుతున్న కార్యక్రమాలతో దేశ ప్రజల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బండి సంజయ్‌కుమార్, ఆంజనేయులు, మనోహర్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్‌రావు, కొరివి వేణుగోపాల్, ఓదెలు, సుంకపాక విద్యాసాగర్, బాస సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే ప్రభుత్వంపై ఆరోపణలు

- ఆదరణ చూసి తట్టుకోలేక పోతున్న కాంగ్రెస్ శ్రేణులు
- మేలు చేసే పథకాలను విమర్శించడం హేయం
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి ధ్వజం


మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి

టవర్‌సర్కిల్: ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ శ్రేణులు తట్టుకోలేకపోతున్నాయనీ, ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై సీఎల్‌పీ ఉపనేత, జగిత్యాల శాసనసభ్యుడు జీవన్‌రెడ్డి చేసిన ఆరోపణలను మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు చేసే పథకాలను జీవన్‌రెడ్డి విమర్శించడం హేయనీయమన్నారు. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత కరెంట్ సరఫరాను ఇతర రాష్ట్రాలు సైతం అభినందిస్తుండగా, ప్రతిపక్షంలో ఉన్న వారు దానిపై విమర్శలు చేయడం రైతులపై వారికున్న కపటప్రేమకు నిదర్శనమన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. వీటి ద్వారా కోటి ఎకరాలకు సాగునీరిచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారానికి భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం, పెట్టుబడి కోసం ఎకరాకు రూ.4వేల ఆర్థిక సాయం వంటి పథకాలను రైతుల కోసం రూపొందించి అమల్లోకి తీసుకువస్తున్నదని గుర్తుచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కరెంట్ కష్టాలు తప్పవని అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పిన మాటలను జీవన్‌రెడ్డి ప్రస్తుతం ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డాకే కరెంట్ కోతలు లేకుండా పోయాయనీ, రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విత్తనాలు, ఎరువుల కోసం ఆందోళనలు జరిగేవనీ, వీటితో రైతులు లాఠీదెబ్బలు తిన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఎక్కడ ఆందోళన చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే సీటు గెలిచిన కాంగ్రెస్, రాబోయే రోజుల్లో ఆ సీటు కూడా దక్కించుకోలేదన్నారు. కాళేశ్వరం వద్ద చేపడుతున్న ప్రాజెక్ట్ పూర్తయితే తెలంగాణకు నీటి కష్టాలు రావన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక కమిటీ సభ్యుడు తిరుపతినాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే యూసుఫ్, టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, రాజు, ఆంజనేయులు, టీఆర్‌ఎస్‌వీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫహాద్, నాయకులు రవితేజ, తబ్రేజ్, సాయి, శేఖర్, కొత్తపల్లి రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ నిర్మాణం కోసం భూ సేకరణ సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

గంగాధర రూరల్: కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా మండలంలోని గర్శకుర్తి, ఉప్పరమల్యాల గ్రామాల్లో రైల్వేశాఖ, రెవెన్యూశాఖ అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. కొత్తపల్లి మండలం కొత్తపల్లి నుంచి వేములవాడ, సిరిసిల్ల, సిద్దిపేట పట్టణాల మీదుగా మనోహరాబాద్ వరకు రైల్వేలైన్ వేస్తే ప్రయాణ, వ్యాపార, వాణిజ్య పరంగా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రైల్వేలైన్‌ను ప్రతిపాదించారని అధికారులు తెలిపారు. గత కేంద్ర బడ్జెట్‌లో భూసేకరణ కోసం నిధులు మంజూరు కాగా ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం గర్శకుర్తి, ఉప్పరమల్యాల రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంతో తహసీల్దార్ సరిత, డీఐ లక్ష్మీనారాయణ, సర్వేయర్ వేణు, వీఆర్‌వో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుపై భక్తుల సందడి

జగిత్యాలక్రైం: కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంఓ మంగళవారం భక్తులతో సందడిగా మారింది. భక్తులు పుష్కరిణిలో స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి సన్నిధిలో పలువురు భక్తులు నిత్యహారుతులు, అభిషేకాలు, సత్యనారాయణ వ్రతాలు ఆచరించి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, డి.సునిల్, కాసర్ల శ్రీనివాస్, జెమిని శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం 3 గంటలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శాత్తుమొరై నిర్వహించి, 18వ పాశురాన్ని అనుసంధానించారు.


ఆలయంలో భక్తుల సందడి..

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}\cdot a^2 + \cdots\ldots\ldots n c_r x^{x-2}\cdot a^2 + \cdots + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots\ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots\ldots (r+1)x^r + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\ldots\frac{(p-(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, \infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{c_r} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{c_r}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{n/2}}$]

i.e., $22\,c = 22_{c_r}$

$\frac{22^{11}}{2_1}$

$22\,c_{11} = 22_{c_r}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-1}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{t_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-r}} a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5 y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_1 2 + C_2 2^2 + \ldots\ldots + C_n 2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ ....(1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots\ldots + a_{2n} \ldots\ldots\ldots\ldots$ (2)

Put $x = -1$ in equation (1) we get

$1 = a_0 - a_1 - a_3 + \ldots\ldots + a_{2n} \ldots\ldots\ldots$ (3)

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17 - 1)\cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1} 17] - 2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17)] - 2$

= 17q - 2 where q is integer

= 17q - 17 + 17 - 2 = 17 (q - 1) + 15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21\,C_{2r}+3$. Now the coefficient of $(3r+4)^{th}$ term $21\,C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21\,C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots\ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

$LHS = \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

$R.H.S = \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2} (x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3+1} = {}^nC_3 (a)^{n-3} (x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \ldots (iv).\ \frac{n_{c_r}}{n_{c_{r-1}}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

From $(iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{3a}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ట్రాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి–మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్–డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై–ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93–97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214–231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి
  2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ట్రానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ట్రాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

చొప్పదండి

ntnews.com ntkarimnagar.com

ఉపాధి పనులపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ బాలాగౌడ్

గంగాధర: నీటి నిల్వలకు ఉపాధి హామీలో చేపడుతున్న పనులను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎంపీపీ దూలం బాలాగౌడ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రామడుగు, గంగాధర మండలాల్లో అత్యల్ప వర్షాపాతం నమోదవుతున్న దృష్ట్యా రైతులు ఇంకుడు గుంతలు, నీటి కుంటల ఏర్పాటు చేసుకునేలా వివరించాలన్నారు. పలు గ్రామాల్లో చేపట్టనున్న చెక్‌డ్యాంలు, చెక్‌వాల్స్, ఫీడర్‌చానల్స్‌పై ఏపీవో లక్ష్మి ఎంపీపీకి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బొడిగ శోభ
- వెదిరలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు


ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొడిగ శోభ

రామడుగు: నియోజకవర్గంలోని గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. మండలంలోని వెదిర గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.11లక్షలు మంజూరు కాగా మంగళవారం గంగాధరలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొడిగ శోభ సంబంధిత ప్రొసీడింగ్ పత్రం ఉపసర్పంచ్ అనిల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలు మట్టి, బురదతో నిండిన చిత్తడి రోడ్లతో ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో సీసీ రోడ్ల నిర్మాణానికి లక్షల్లో నిధులు కేటాయిస్తున్నామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాగా గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఉపసర్పంచ్ అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొడిగ గాలన్న, పార్టీ గంగాధర మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, నాయకులు రేండ్ల రాజిరెడ్డి, సముద్రాల అజయ్, పర్శరాములు పాల్గొన్నారు.

ముగిసిన ఉపఎన్నికల నామినేషన్ల ఘట్టం


నామినేషన్ దాఖలు చేస్తున్న మడ్లపల్లి శ్రీనివాస్

గంగాధర: మండలంలోని ఆచంపల్లి, గంగాధర ఎంపీటీసీ స్థానాలకు మంగళవారం చివరి రోజు అధికార పార్టీ టీఆర్ఎస్ నుంచి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. గంగాధర నుంచి మడ్లపల్లి శ్రీనివాస్, ఆచంపల్లి నుంచి పర్నే రాంరెడ్డి నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు అందజేశారు. ఎంపీపీ దూలం బాలాగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, నాయకులు ఆకుల మధుసూదన్, రేండ్ల రాజిరెడ్డి, కర్ర విద్యాసాగర్ రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి, సత్తు కనకయ్య, మడ్లపల్లి గంగాధర్, సర్పంచ్ ఆముదాల రాంచంద్రారెడ్డి, నాయకులు తూం మల్లారెడ్డి, సామంతుల శ్రీనివాస్, లింగాల దుర్గయ్య, ఆకుల ఆంజనేయులు పాల్గొన్నారు. 3న నామినేషన్ల పరిశీలన, 4న తిరస్కరణ, 5న అభ్యంతరాలపై అప్పీలు, 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

తూము నిర్మాణంతో కరువు దూరం


తాడిజెర్రి వద్ద వరదకాలువను పరిశీలిస్తున్న నాయకులు

గంగాధర రూరల్: మండలంలోని తాడిజెర్రి వద్ద వరదకాలువకు తూము ఏర్పాటు చేయడంతో రామడుగు మండలం వెలిచాల గ్రామ చెరువులు నిండి కరువు దూరమవుతుందని ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి అన్నారు. మంగళవారం తాడిజెర్రి వద్ద తూము ఏర్పాటు చేసే ప్రదేశాన్ని టీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తూము ఏర్పాటు చేసి వరద కాలువ నీటితో వెలిచాల చెరువులను నింపితే దాదాపు 500 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గర్వందుల నిర్మల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వార్డుసభ్యులు ఉప్పు లక్ష్మణ్, మామిండ్ల సాయిరాం ,ఉప్పు శ్రీనివాస్, మీస లచ్చయ్య, కనకయ్య, రేగూరి దిలీప్, కాడె నర్సింగం, శుక్రుద్దీన్, పోచమల్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

గంగాధర రూరల్: గ్రామాభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ నేరెళ్ల భూమాగౌడ్ కోరారు. మండలంలోని కురిక్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి, చేసిన ఖర్చులు, ప్రాధాన్యత క్రమంలో చేయాల్సిన పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల సమన్వయకర్త గంగాధర రమేశ్, ఉపసర్పంచ్ జాగిరపు ప్రేమ్ సాగర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధునయ్య, వార్డు సభ్యులు నల్లాల రాజేందర్, తీగల చంద్రయ్య, అవుదుర్తి ఎల్లయ్య, సముద్రాల శంకరయ్య, గ్రామస్తులు, ఏఎన్ఎం, ఆశవర్కర్లు, వీసీవోలు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని రంగశాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలుముల అంజమ్మ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ కోరె గట్టయ్య, ఈవోపీఆర్‌డీ శశికళ, కార్యదర్శి చిట్టి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు

రామడుగు: మండలంలోని కొరటపల్లిలో 62, మోతెలో 71 పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తిని మునయ్య , వీడీసీ చైర్మన్ జూపాక మునీందర్, రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండల కేంద్రంలో మంగళవారం మండల మేదరి సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండలాధ్యక్షుడు మొలుమూరి మహేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొమ్మిడి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు మొలమూరి నర్సింగం, ఉపాధ్యక్షుడు మొలమూరి అశోక్, రమేశ్, శేర్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

- ఏసీపీ ఉషారాణి
- గంగాధరలో పోలీస్ గ్రామసందర్శన


మాట్లాడుతున్న ఏసీపీ ఉషారాణి

గంగాధర: నేరాలను నియంత్రించేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని ఏసీపీ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్ఐ స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో పోలీస్ గ్రామసందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ, వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేసేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామ సందర్శన నిర్వహిస్తున్నామన్నారు. దీంతో ప్రజలకు పోలీసులకు సత్సంబంధాలు పెరుగుతాయన్నారు. నేరాల నియంత్రణ, సంఘ విద్రోహ శక్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. మండలానికి వెయ్యి సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్నామని కుల సంఘాలు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తున్నామని తెలిపారు. ప్రయాణికులను పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తూ అజాగ్రత్త అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదానికి గురి చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. శుభకార్యాలు, బయటకు వెళ్లేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులు, డబ్బులు పెట్టకూడదనీ, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లైసెన్సులు లేని చిన్నారులు వాహనాలు నడిపి పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. గంగాధర, ఆచంపల్లి ఎంపీటీసీ ఉపఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలనీ, ప్రజలను ప్రలోభాలకు గురి చేసిని వారిపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అంతకుముందు చొప్పదండి సీఐ రమేశ్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో నియోజకవర్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను నియంత్రిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వైద రామానుజం, ఉపసర్పంచ్ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల నుంచి స్పందన లభిస్తుందని ఏసీపీ ఉషారాణి అన్నారు. కురిక్యాల పరిధిలోని బృందావన్ రియల్ ఎస్టేట్ సంస్థ రూ.70వేలు, బూరుగుపల్లి కిరాణం, ఐరన్ షాపు అసోసియేషన్ రూ 60వేలు, గంగాధర గ్రామ విశ్వకర్మ మనుమయ సంఘం రూ. 10వేల చెక్కులను ఏసీపీకి అందజేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చిన కులసంఘాలు, వ్యాపారస్తులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య, ఉప్పలపల్లి లక్ష్మీపతి, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మందుబాబులకు కౌన్సెలింగ్


మాట్లాడుతున్న సీఐ రమేశ్

చొప్పదండి,నమస్తేతెలంగాణ: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చొప్పదండి సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో ఆదివారం అర్ధరాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం కార్యాలయంలో సీఐ సీహెచ్ రమేశ్ కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో కలిగే అనర్థాలను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపమని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఐ రమేశ్ విలేకరులతో మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలు సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా సాగేందుకు కృషి చేసిన ఎస్ఐలు చంద్రశేఖర్, నరేశ్‌రెడ్డి, స్వరూప్ రాజ్, సిబ్బందిని అభినందించారు. ఇందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు


రామడుగు: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న యూత్ సభ్యులు

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట గ్రామానికి చెందిన రైజింగ్ సన్స్ యూత్‌క్లబ్ సభ్యులు మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగాధరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొడిగ శోభ కేక్ కట్ చేసి యువకులను శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాలన్న పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ప్రధాన ధ్యేయం


పోలీస్ స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఎస్ఐ వంశీకృష్ణ, సిబ్బంది

గన్నేరువరం: పర్యావరణ పరిరక్షణే ప్రధాన ధ్యేయమని ఎస్ఐ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఎస్ఐ, సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రకృతి మానవునికి చాలా రకాలుగా మేలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. మండల వ్యాప్తంగా అందరి సహకారంతో పచ్చని చెట్లతో ఉండేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, వినోద్, రాజు, ముస్తాఫా అలీ , రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత లేని సమాజం కోసం కృషి


విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ బీఎన్ రావు, సర్పంచ్ లక్ష్మి

కరీంనగర్ రూరల్: దేశంలో రక్తహీనత లేని సమాజ స్థాపన కోసం కృషి చేస్తున్నామని డాక్టర్ బీఎన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తహీనత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ దాసరి శ్రీనివాస్ విద్యార్థులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల మెనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు బల్మూరి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఐకి అభినందనలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లును మంగళవారం మండలంలోని కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అల్గునూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ కనకయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి తొర్తి అరవింద్, నాయకులు బుర్ర కార్తీక్, సిల్ల శివరాజ్, గూడ కమలాకర్, పరాంకుశం చందు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

మల్యాల (కొడిమ్యాల) : కొడిమ్యాల మండలంలోని నమిలికొండలో పంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు. చలికాలం కావడంతో వరి నారిమడుల్లో రాత్రి పూట నీరు తీసేసి మరుసటి రోజు ఉదయాన్నే నీరు పెట్టుకోవాలని రైతులకు సూచించారు. నారు మడుల్లో జింకు లోపం నివారణకు గానూ లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ద్రావణాన్ని కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. అనంతరం పల్లి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కడారి రఘుపతి రెడ్డి, కొమటి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారి

ఆశ కార్యకర్తలకు శిక్షణ

చిగురుమామిడి: మండల ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తలకు సమగ్ర వ్యాధుల సర్వేపై మంగళవారం సూపర్ వైజరు రాజ్యలక్ష్మి, విజయ శిక్షణ ఇచ్చారు. గ్రామంలో 30సంవత్సరాలు పైబడి బీపీ, షుగర్, క్యాన్సర్ ఉన్న వారి పేర్లు మండల ఆరోగ్య కేంద్రంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామంలో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఏఎన్ఎంలు, ఆశలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

గంగాధర రూరల్: మండలంలోని రంగరావుపల్లి గ్రామానికి చెందిన బండపెల్లి అనిత సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. అనిత ఐకేపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తుండడంతో మంగళవారం ఏపీఎం జ్యోతి, సీసీ మల్లేశం, నాయకులు తాళ్ల వెంకటేశ్, సీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్, సీసీలు, వీఓఏలు, స్వశక్తి సంఘాల మహిళలు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

రామడుగు: మండలంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని టీడీపీ మండలాధ్యక్షుడు అమిరిశెట్టి సుధాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బండ అజయ్‌రెడ్డి, నేరెళ్ల వెంకటేశంగౌడ్, కోరె గట్టయ్య, అనుపురం వెంకటేశంగౌడ్, జవ్వాజి కాంతయ్య, పూరెల్ల మనోజ్‌గౌడ్, రాజు, హరీశ్‌గౌడ్, గంగాధర శ్రీనివాస్, బొమ్మరవేని శేఖర్, మాదం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలి

చొప్పదండి,నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని తెలంగాణ పేదల అన్ని వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సుంకె దుర్గప్రసాద్ కోరారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిల్లోనే ఉందనీ, వచ్చే విద్యాసంవత్సరం నుంచి కస్తూర్బాగాంధీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని కోరారు.

రాజీనామా

గన్నేరువరం: గన్నేరువరం బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బుర్రరాజ్‌కోటిగౌడ్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు.

ఉద్యోగావకాశాలు

హౌసింగ్‌బోర్డుకాలనీ: జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్, హైదరాబాద్‌లో సెల్స్ మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఎస్ఎంటీ)లుగా పని చేయుటకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఇందులో మొత్తం 100 ఖాళీలు ఉన్నాయనీ, 2017లో ఎంపీసీ, బైపీసీ చదివి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై, వయస్సు 18 నుంచి 20 వరకు ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొని ఈ నెల4 న ఉదయం 9 గంటలకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం రోడ్డులోని స్వశక్తి కళాశాలలో గల ఈజీఎంఎం కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

జీవన్‌రెడ్డి తీరు హాస్యాస్పదం

- 24 గంటల కరెంట్‌పై రాద్ధాంతం బాధాకరం
- ఉనికి కోసమే ప్రతిపక్షాల ఆరాటం
- టీఆర్‌ఎస్ కార్పొరేటర్ వై సునీల్‌రావు



మాట్లాడుతున్న వై సునీల్‌రావు

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పడుతున్న పథకాలను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు, జీవన్‌రెడ్డి విమర్శలకు దిగుతున్నారని టీఆ ర్‌ఎస్ కార్పొరేటర్ వై సునీల్‌రావు ధ్వజమెత్తారు. మ ంగళ వారం స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగాన్ని గాలికొదిలేసిన జీవన్‌రెడ్డి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని విమర్శించారు. రైతుబంధు పథకం పట్ల రైతులు విముఖతతోనే ఉన్నారని చెప్పడం సరి కాదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కంటే కూడ ఎక్కువ ధరకే అమ్ముడు అవుతున్న విషయం జీవన్‌రెడ్డికి తెలియడం లేదా అని ప్ర శ్నించారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంతా చీకటి మ య వుతుందని పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏం చెబుతారని నిలదీ శారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రైతులకు పగటి పూట కనీసం 9 గంటలు విద్యుత్ అందించ లేక పోయారని విమ ర్శించారు. మొన్నటి వరకు రైతులకు పగటి పూట 9 గంటల విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆ ర్‌కు దక్కుతుంద న్నారు. ఇప్పుడు రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు సమయం దొరికినప్పుడ నీటిని పెట్టుకునేందుకు వీలు ఉం టుందన్నారు. దీనిపై కూడ విమర్శలు చేస్తున్న జీవన్‌రెడ్డికి వారి హయాంలో రాత్రి కరెం ట్‌తో ఎంతో మంది రైతులు మృతి చెందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలి కారు. వచ్చే యాసంగి నుంచి రైతులకు ప్రభుత్వం పెట్టుబడి కింద రూ.4000 అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలతో రైతులు టీఆర్‌ఎస్ మొగ్గు చూపుతు న్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చెం దుతున్నార న్నారు. అందుకే రైతులను మభ్యపెట్టే విధంగా ప్రచారాలు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రా జెక్టు ద్వారా ఆయకట్టు స్థిరీకరణతో పాటుగా కొత్త ఆయ కట్టుకు నీరు అందించేందుకు ప్రణాళికలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆ ర్‌కే దక్కిందన్నారు. ఈ మూడున్నర ఏళ్లలో అనేక గోదాం లను నిర్మించామన్నారు. వీటి వల్ల పంటను వెంటనే గోదాంలో భద్రపర్చుకునే అవకాశం ఉం టుం దన్నారు. రైతుల పంటలు కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లిం పులు చేసి ఘనత తమదేనని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేయడం మా నుకోవాలన్నారు. రాష్ట్రంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టీఆర్‌ఎస్ నేతలు చంద్రమౌళి, కన్నం శ్రీనివాస్, వెంకట్రా వు, ఉపేందర్, హరీశ్, వినోద్, అనిల్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

యువ కవులకు వేదిక 'ఎన్నీల ముచ్చట్లు'

కరీంనగర్ కల్చరల్: యువ కవులను తీర్చిదిద్దడంలో ఎన్నీల ముచ్చట్లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఎస్సారార్ కళాశాల విశ్రాంత ప్ర ధానాచార్యులు బుర్ర మధుసూధన్‌రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ రచ యితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామాజిక వేత్త ఎస్సా రార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోట మురళి ఆతిథ్యంలో 55వ ఎన్నీల ముచ్చట్లు మంగళవారం భాగ్యనగర్‌లోని ఆయన స్వగృహంలో జరి గాయి. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ ఎన్నీల కవితా గానం చేసిన రచనలను సంకలనాలుగా వెలువరించడం అభినందనీయమ న్నారు. మానేటి కవితా గానం లాంటి సంకలనాలు వెలువరించడానికి తమ తోడ్పాటు ఉంటుందని ప్రకటించారు. రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు కూకట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మ(ర)రిపెల్లి మహేందర్, సీవీ కుమార్, విలాసాగరం రవీందర్, మెరుగు ప్రవీణ్, పోతు సత్యం, గసికంటి సంజీవ్, నసీరుద్దీన్, ఖాలీద్, పెనుగొండ బస వేశ్వర్, వాసాల వర ప్రసాద్, గాలిపల్లి జగదీశ్, గాజోజం, విజయశ్రీ, దాసరి శ్రీధర్, సిరిపురం వాణిశ్రీ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

19న సదరం శిబిరం

హౌసింగ్‌బోర్డుకాలనీ : జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వ ప్రధానాసు పత్రిలో సదరం శిబిరాన్ని ఈనెల 19న నిర్వహించనున్నామని దవా ఖాన సూపరింటెండెంట్ తెలిపారు. ఇకనుంచి ప్రతి శుక్రవారం నిర్వ హించే సదరం క్యాంపు ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించబడు తుందని పేర్కొన్నారు. దివ్యాంగులు, ఆర్థో, వీఐ తదితర కేటగిరీల వా రు సంబంధిత ఎంపీడీవో, కమిషనర్ ద్వారా టోకెన్ పొంది సదరంకు హాజరుకావాలని సూచించారు.

వైభవంగా పుష్య పౌర్ణమి సామూహిక వ్రతాలు



వ్రతాలు చేస్తున్న దంపతులు

కరీంనగర్ కల్చరల్: 41వ డివిజన్ రాంనగర్‌లోని శ్రీరమాసహిత సత్యనారా యణస్వామి, అభ యాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పుష్య పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బహిరి అనిల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ స్వామివారికి పూల అలంకరణ చేసి విశేష పూజలు, అభిషేకం చేశారు. అనంతరం పుష్య పౌర్ణమి విశిష్టతను భక్తులకు తెలియజెప్పారు. వ్రత దంప తులకు స్వామివారి ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. కాగా బొంపెల్లి శైలజ రవీం దర్‌రావు అ న్నదానం చేశారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏ కిరణ్‌కుమార్, కార్పొ రేటర్ వల్ల స్వరూపరాణి హరిశంకర్, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున రాజేం దర్, సభ్యులు వీ సత్యనారాయణ, హన్మ య్య, సీహెచ్ సుగుణాకర్‌రావు, చెన్నయ్య, ప్రభాకర్, లక్ష్మయ్య, వాసరయ్య, రవీందర్ ఉన్నారు.

'ఫీజుల పెంపు నిర్ణయాన్ని అమలు చేయద్దు'

ముకరంపుర: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం నియ మించి న తిరుపతిరావు కమిటీ ప్రైవేటు పాఠశాలల్లో యేటా 10 శాతం ఫీజులు పెంచు కోవచ్చని ప్రతిపాదించడం సరికాదు.. ఈ నిర్ణయాన్ని అమలు చేయవద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ రమేశ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. తిరుపతిరావు కమిటీ విద్యావ్యాపారం చేసే విధంగా ప్రతిపా దిం చడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి పేదలకు మేలు చేసేవిధంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులే ఎరువులను తయారు చేసుకోవచ్చు

- వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త ప్రవీణ్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కలెక్టరేట్: వేస్టు డికాంపోజర్ విధానంలో రైతులే స్వయంగా ఎరువులను తయారు చేసుకోవచ్చని వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వీ ప్రవీణ్ సూచించారు. మంగళవారం స్థానిక కృషిభవన్‌లో శాస్త్రవేత్తతో వేస్టు డికాంపోజర్‌పై రైతులతో ముఖా ముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ నేతృత్వంలోని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం రూపొందించిన వేస్ట్ డికాంపోజర్‌తో పంటకు అవసర మైన అన్ని ఎరువులను రైతులు తయారు చేసుకోవచ్చన్నారు. శిలీంధ్ర నాశిని కొంత వరకు కీట కనాశినిగా పని చేస్తుందని న్నారు. కలుపు మొక్కలను కూడా అణచివేస్తుందని ఆయన వివరిం చారు. కార్యక్రమ నిర్వహకులు జనార్దన్‌రావు మాట్లాడుతూ ఆర్థికంగా రైతు లు నష్టపోకుండా సేంద్రియ ఎరువులు ఉపయోగపడతాయన్నారు. ఐదు జిల్లాల నుంచి రైతులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో భారతి అధ్యక్ష, కార్యదర్శులు కంటె చక్రధర్, రాజారెడ్డి, నాగేశ్వర్‌రావు, కమలా కర్‌రావు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

కరీంనగర్ కల్చరల్: మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ అధ్యక్షుడు సత్యంగౌడ్ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని రచించిన 'మానవతాసారమే మధురం' అనే సంకల నాన్ని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తన కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ జాగృతిలో కవుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె అంజయ్య గౌడ్, సభ్యులు భూమయ్య, సందీప్‌కుమా ర్, శ్రీనివాస్‌రావు, రాజమౌళి, అనసూయ, గం గాభవానీ, రాజకుమారి, వేణు, దేవ రాజు, లహరి, సుగుణ, తుకారం తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

డైరీ.. క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న రాజిరెడ్డి, చిట్‌ఫండ్స్ యూనియన్ ప్రతినిధులు

హౌసింగ్‌బోర్డుకాలనీ: జిల్లా చిట్‌ఫండ్ వెల్ఫేర్ అసో సియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను నగరంలో నూతన జిల్లా అధ్యక్షుడు రొంటాల రా జిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిట్‌ఫండ్స్ చిన్న, మధ్య తరగతి ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చుతూ, ఎంతో మ ందికి ఉపయోగపడుతున్నాయన్నారు. పొదుపును ప్రోత్సహించేవిధంగా నెలనెల కిస్తీలు కట్టే విధంగా ఆర్థిక క్రమశిక్షణ అవసరమన్నారు. చిట్‌ఫండ్స్ నిరుద్యోగ నిర్మూలనకు పాటు పడుతున్నాయని చెప్పారు. బ్యాంకుల సమానంగా ఆర్థిక సేవలంది స్తున్న చిట్‌ఫండ్స్ పైన 12శాతం జీఎస్టీ విధిం చడం వలన ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ వి షయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి జీఎస్టీని తొలగించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట శ్రీనివాస్, కోశాధికారి గుజ్జుల అనంతరెడ్డి, గౌరవ అధ్యక్షుడు గొట్టిముక్కుల కోమల్‌రెడ్డి, హనుమండ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు నామా రాంమోహన్‌రావు, తిరున గరి నరసింహస్వామి, బోయినపల్లి పరమరావు, సంయుక్త కార్యదర్శులు చీటీ సత్యనారాయణరా వు, అనంతుల చంద్రకాంత్, కార్యవర్గ సభ్యులు ఆర్ రాంరెడ్డి, వి వెంకటేశం, ఎం అశోక్, ఎ రంజి త్‌కుమార్, చిట్‌ఫండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హన్మాండ్లు సేవలు ప్రశంసనీయం



హన్మాండ్లు దంపతులను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

హౌసింగ్‌బోర్డుకాలనీ: ఇటీవల స్థానిక ప్రభు త్వ సైన్స్ వింగ్ జూని యర్ కళాశాల ప్రిన్సి పాల్‌గా విరమణ పొం దిన సుదగోని హ న్మా ండ్లు విద్యా రం గానికి చేసిన సేవలు ప్రశంస నీయమని ప్ర భుత్వ జూనియర్ కళాశాలల రిటైర్డ్ ప్రిన్సిపాళ్ల సం ఘం జిల్లా అధ్యక్షుడు గజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మం శవారం సంఘం ఆధ్వర్యంలో హన్మండ్లు దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞా పికను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. మంచి పనులు చేసిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంద న్నారు. ఆయన ఆయురారోగ్యాలతో జీ వించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీ అశో క్‌కుమార్, వై సుధాకర్, ఎల్ నర్సింగరా వు, కేవన్ ఆచార్యులు, కే కృష్ణారెడ్డి, అధ్యాపకులు తది తరులు పాల్గొన్నారు.

'సంఘంతో సంబంధంలేదు'

ముకరంపుర: తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అని చెప్పుకుంటున్న ఓ వ్యక్తికి తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర కమిటీతో ఎలాంటి సంబంధం లేదని సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు రాదారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోసపూరిత వ్యక్తుల మా టలు నమ్మవద్దని కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు.



నెట్‌హౌస్‌లు వస్తున్నయ్..!

- రైతన్నకు మరింత ప్రోత్సాహకంగా ప్రభుత్వం నిర్ణయం
- పాలీహౌస్‌తో పోల్చితే తక్కువ ధరకే అందజేత
- అందుబాటులోకి వస్తే మరింత మందికి ప్రయోజనం
- 2,025 చ.మీ నెట్‌హౌస్‌కు ₹8.50 లక్షలు
- 3965 చ.మీ అయితే ₹ 14.67 లక్షలు
- బీసీలకు 75 శాతం, ఎస్సీ, ఎస్టీల 95 శాతం సబ్సిడీ
- జిల్లాలో ఐదు హెక్టార్ల నెట్‌హౌస్‌ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

ఆది నుంచి రైతన్నకు అన్నింటా వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్ర సర్కారు, తాజాగా ఉద్యాన పంటలకు ప్రోత్సాహకంగా మరో నిర్ణయం తీసుకున్నది. ఇతర రాష్ట్రాల్లో సత్ఫలితాలిస్తున్న నెట్‌హౌస్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న పాలీహౌస్‌తో పోల్చితే మరింత ఎక్కువ మంది రైతులకు ప్రయోజనకరంగా ఉండడంతోపాటు తక్కువ ఖర్చుకే అందుబాటులోకి రానుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ 95శాతం, బీసీలకు 75శాతంపై సబ్సిడీపై వర్తించనుండగా, రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నది.

- కమాన్‌పూర్

కమాన్‌పూర్: రాష్ట్రంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల కోసం ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. పాలీహౌస్‌ల మాదిరిగా నెట్‌హౌస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నది. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన పాలీహౌస్ పథకం ధనిక రైతులకే ఎక్కువగా ఉపయోగపడడం, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సైతం కొంత మందికే చెందడం, పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అందించే అవకాశం ఉండడంతో ఎక్కువ మంది ప్రయోజనం పొందలేక పోతున్నారనే వాదనలూ లేకపోలేదు. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఎలాంటి లాభం కలగడం లేదనే విషయాన్ని ప్రభుత్వం సైతం గుర్తించింది. ఈ క్రమంలో ఎక్కువ సంఖ్యలో రైతులకు అతి తక్కువ ఖర్చుకే ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నెట్‌హౌస్ పథకంవైపు ప్రభుత్వం మొగ్గు చూపింది. పాలీహౌస్‌ను అమలు చేస్తూనే నెట్‌హౌస్‌ను ప్రోత్సహించాలని భావిస్తున్నది.



మరింత మందికి ప్రోత్సాహం

ఎకరం విస్తీర్ణంలో పాలీహౌస్‌ను ఏర్పాటు చేసుకుంటే ₹ 33.76 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న నెట్‌హౌస్‌ను 2,025 చదరపు మీటర్లలో ఏర్పాటు చేసుకుంటే ₹ 8.50 లక్షలు, అదే 3965 చదరపు మీటర్లలో పెట్టుకుంటే ₹14.67 లక్షల ఖర్చు అవుతుంది. ఈ లెక్కన పాలీహౌస్‌కు చదరపు మీటరుకు ₹844 నుంచి ₹890 దాకా ఖర్చవుతుండగా, అదే నెట్‌హౌస్ నిర్మాణానికి చదరపు మీటరుకు ₹ 420, 3965 చదరపు మీటర్ల నిర్మాణానికి ₹370 అవుతున్నది. పాలీహౌస్ కింద పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అవకాశం ఉండనుండగా, నెట్‌హౌస్ పథకంలో రెండింతలు ఎక్కువగా అవకాశం దొరుకుతుంది. దీనిపై ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నది.

ఇతర రాష్ట్రాలో సత్ఫలితాలు..

నెట్‌హౌస్ పథకం గుజరాత్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సత్ఫలితాలు ఇస్తున్నది. కూరగాయలు, పండ్లు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తుండగా, దీనిపై అధ్యయనానికి కొద్దిరోజుల క్రితం రాష్ట్ర ఉద్యానవన శాఖ అధికారులు వెళ్లి పరిశీలించి వచ్చారు. మన రాష్ట్రంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. పాలీహౌస్‌తో చూస్తే ఎకరం ప్రతిపాదికన యూనిట్లు మంజూరవడంతో తక్కువ మంది రైతులకు అవకాశం ఉండేది. ఖర్చుతో కూడుకున్న పథకం కావడం, ఆర్థికంగా ఉన్న వారు మాత్రమే ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండడంతో గడిచిన రెండేళ్లలో జిల్లా పరిధిలో ఆరుగురు మాత్రమే పాలీహౌస్ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎక్కువ మంది పేద రైతులను ఉద్యాన పంటలవైపు మళ్లించాలనే ఉద్దేశంతో నెట్‌హౌస్‌ను పథకాన్ని తీసుకువచ్చారు. దీనిలో 2,025 (అర ఎకరం)చదరపు మీటర్లు ఒక యూనిట్‌గా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) మంజూరు లభించగా, ఒక యూనిట్ నెట్‌హౌస్ ఏర్పాటుకు ₹ 8.50 లక్షలు ఖర్చవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీపై బీసీలకు 75 శాతం సబ్సిడీపై అందించనున్నారు. మొదటి ప్రాధాన్యతగా ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ రైతులకు ఇవ్వాలని నిర్ణయించారు.

నిర్మాణం ఇలా..

మొదటగా వ్యవసాయక్షేత్రంలో 13 అడుగుల ఎత్తు సిమెంట్ స్తంభాలు పాతి, వాటిపైన జీఐ తీగ అమర్చుతారు. దానిపై పరదాతో పందిరి మాదిరిగా వేస్తారు. నెట్‌హౌస్‌లో ఎనిమిది అడుగుల ఎత్తు వరకు కూరగాయలు, పండ్ల మొక్కలను తీగ మాదిరిగా పెంచుతారు. సొర, కాకర, దొండ, బీరవంటి తీగ జాతి పంటల సాగుతో పాటు వివిధ రకాల పండ్ల సాగుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రయోజనాలు..!

నెట్‌హౌస్ ఒక నీడనిచ్చే పందిరి వంటిది. ఇది నాలుగు వైపుల ఆగ్రో నెట్‌లతో చేసిన వలల వంటి వాటితో కప్పి ఉంటుంది. అవసరం మేరకు గాలి, సూర్యరశ్మి, తేమ ప్రవేశించే విధంగా నిర్మాణం ఉంటుంది. ఇవి మొక్కల ఎదుగుదలకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. ఇందులో పందిరి తోటల సాగుతోపాటు ఉద్యానవన పంటలకు సంబంధించిన నారు పెంచుకోవచ్చు. పూల మొక్కలు, గుబురు ఆకులు గల మొక్కలు, ఔషధ, సుగంధ ద్రవ్యాల మొక్కలకు సంబంధిచిన నారునూ పెంచుకునేందుకు ఉపయోగపడుతుంది. అంటు కలిగిన మొక్కలను చీడపీడల నుంచీ రక్షిస్తుంది. వర్మీ కంపోస్టు, వర్మీవాస్‌లాంటిది తయారు చేసుకునేందుకు అనుకూల పరిస్థితులు కల్పిస్తాయి.



దరఖాస్తులు స్వీకరిస్తున్నాం..



ప్రభుత్వ కొత్తగా ప్రవేశపెట్టిన నెట్‌హౌస్ పథకంతోపాటు పాలీహౌస్ యథావిధిగా కొనసాగుతుంది. దీని ద్వారా మరింత ఎక్కువ మంది రైతులకు లబ్ధి కలిగే అవకాశం ఉంది. జిల్లాలో 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) నెట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రాగా, మొదట ఎస్సీ, ఎస్టీ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఆ తర్వాత బీసీ, జనరల్ రైతుల నుంచి తీసుకుంటాం.

- దేవేందర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి

ఆరోగ్యానికి గోధుమగడ్డి

దండిగా పోషకాలు ■ రోగ నిరోధక శక్తి పెంపు



గోధుమ గడ్డి రసం విక్రయిస్తున్న మహేశ్

జగిత్యాల టౌన్ : ఉరుకులు పరుగుల జీవనశైలి పుణ్యమా అని కొత్తకొత్త రోగాలు వస్తున్నాయి. తినే తిండిలో సరైన పోషకాలు లేక క్రమంగా మానవశరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు, మెరుగైన ఆరోగ్యం కోసం గోధుమగడ్డి దోహదపడుతుందని పొలాస పరిశోధనా స్థానం ప్రొఫెసర్ మల్లారెడ్డి వివరించారు.

గోధుమ గడ్డిలో ఇవీ పోషకాలు

గోధుమగడ్డిలో 111 రకాల పోషకాలు, 13 రకాల విటమిన్లు, 30 రకాల ఎంజైమ్స్, అమినో ఆసిడ్‌లు ఉన్నాయనీ, 100 గ్రాముల గోధుమగడ్డి రసాన్ని తాగితే 23కిలోల ఆకుకూరలకు సమానమైన శక్తి లభిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. వీటితో పాటు బీ–12 సెలినియమ్ కూడా ఉంటుందని సూచిస్తున్నాయి.

ఇవీ లాభాలు

గోధుమ గడ్డి రసం తాగితే క్యాన్సర్, పక్షవాతం, నిద్రలేమి, మోకాళ్ల నొప్పులు, ఆయాసం, బహిష్టు సమస్యలు, మధుమేహం, పైల్స్, మూత్ర నాళ సంబంధిత నొప్పి, కడుపులో పుండు, గ్యాస్ నివారణకు తోడ్పతుంది. రక్తంలో చక్కెర శాతం, కొలెస్ట్రాల్, మలబద్ధకం తగ్గుతుంది. ఒత్తిడి, శ్వాస, చెమట సమస్యలను నివారిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి, సంతాన సాఫల్యం కగులుతుంది. గోధుమ గడ్డి గుజ్జును పసుపు, పాలతో కలిపి ముఖానికి రాసుకుంటే మచ్చలు, మొటిమలు, తెల్లపొక్కులు, చర్మం పగలడం, నల్లబడడం తగ్గుతుంది. గోధుమ గడ్డిలో పీచు ఉన్న కారణాన మంచి జీర్ణకారిగా పనిచేస్తూ, శరీరం బరువు పెరగడం, తగ్గడాన్ని నివారిస్తుంది. వీటితో పాటు శరీరంలో సహజమైన రోగ నిరోధక వక్తి పెరుగుదలకు ఉపయోగపడుతుంది.



గోధుమ గడ్డిని ట్రేలలో పెంచుతున్న మహేశ్

సాగు చేసి విక్రయిస్తున్నా

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కళాశాల మైదానంలో వాకింగ్ కోసం రోజూ సుమారు 200మంది వస్తున్నారు. వారికి గోధుమ గడ్డి విశిష్టతను తెలియజేస్తున్నా. గోధుమ గడ్డి రసం పరిగడుపున తాగితే కలిగే లాభాల గురించి ఫ్లెక్సీ కూడా పెట్టా. ప్రతి రోజూ వాకింగ్‌కు వచ్చిన వారిలో సుమారు వంద మంది గోధుమ గడ్డి రసం తాగుతున్నారు. గోధుమ గడ్డిని మా ఇంట్లో నేనే స్వయంగా సాగుచేస్తున్నా. ఎలాంటి హానికారక రసాయనాలు లేకుండా మంచి రకం గోధుమలతో గడ్డి పెంచి రసాన్ని అమ్ముతున్నా. గోధుమ గడ్డి రసానికి రోజురోజుకూ జనాధారణ పెరుగుతున్నది.

- మహేశ్, జగిత్యాల

గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

■ పాడి రైతులకు పశు వైద్యాధికారుల సూచన
■ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాల నిర్వహణ

ఇల్లందకుంట: గ్రామాల్లోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరి వేయించాలని పశువైద్యుడు భగవాన్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని వంతడుపుల గ్రామంలో 350 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో పశువులకు ఎక్కువగా గాలికుంటు వ్యాధి సోకుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను సరఫరా చేస్తున్నదనీ. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ కవిత, పశువైద్య సిబ్బంది రవీందర్, కనుకయ్య, వెంకటరాజం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: మండలంలోని సింగాపూర్, చిన్నపాపయ్యపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాదవరావు, వీరేశం ఆధ్వర్యంలో సిబ్బంది 667 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.


ఇల్లందకుంట: వంతడుపులలో దూడెకు టీకా వేస్తున్న పశువైద్యుడు

సైదాపూర్: మండలంలోని రాయికల్, ఘనపూర్ గ్రామంలోని గాలికుంటు వ్యాధి నివారణ టీకల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి భగీరథి ఆధ్వర్యంలోని సిబ్బంది పశువులకు టీకాలను వేశారు.

ఉత్పాదక కేంద్రాలతో రైతులకు లాభాలు

■ కేవీకే శాస్త్రవేత్త సతీశ్ కుమార్

జమ్మికుంట: సహకార సంఘాలను రైతు ఉత్పాదక కేంద్రాలుగా ఏర్పాటు చేసుకోవాలనీ, ఉత్పాదక కేంద్రాల వల్ల రైతులకు అనేక లాభాలున్నాయని కేవీకే శాస్త్రవేత్త, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సతీశ్ కుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కేవీకేలో భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకంలో భాగంగా 5 ఏళ్లగా విజయవంతంగా నిర్వహిస్తున్న 12సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు 'సహకార సంఘాల నిర్వహణ, రైతుల ఉత్పాదక కేంద్రాల ఏర్పాటు' అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్ కుమార్ మాట్లాడుతూ.. ఉత్పాదక కేంద్రాల వల్ల రైతులు ఆర్థిక, సామాజిక స్థితిగతులు పెంచుకోవచ్చన్నారు. సంఘాలకు నాబార్డ్, ఇతర ప్రభుత్వ సంస్థల వల్ల వచ్చే సహకారాన్ని ఏ విధంగా పొందాలో తెలిపారు. రైతులంతా సంఘటితంగా ఉండాలనీ, సహకార సంఘాలు సమైక్యంగా పనిచేస్తూ ముందడుగు వేయాలని కేవీకే ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, నరేశ్, పీయూ మేనేజర్ మౌనిక, రఘు, దమయంతి, రామారావు, మల్లేశ్, క్షేత్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవాలి

■ తహసీల్దార్ రమేశ్


తహసీల్దార్ రమేశ్

ఇల్లందకుంట: భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రూపొందించిన పహణీల్లో అభ్యంతరాలుంటే సవరణకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రమేశ్ సూచించారు. మంగళవారం తహసీల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళనలో మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లోని 21896 సర్వే నంబర్లకు గాను 20039 నంబర్లలో భూ సర్వే నిర్వహించినట్లు చెప్పారు. రెవెన్యూ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో గోడలకు పహణీలను అతికించినట్లు చెప్పారు. టేకుర్తిలో 2331 సర్వే నంబర్లకు 2144, సిరిసేడులో 3026కి 2783, మల్యాలలో 3926కు 3572, రాచపల్లిలో 2425కు 2255, కనగర్తిలో 2155కు 1961, చిన్నకోమిటిపల్లిలో 895కు 832, వంతడుపులలో 1055కు 970, పాతర్లపల్లిలో456కు 424, బుజునూర్‌లో 2658కి 2418, ఇల్లందకుంటలో 2970కి 2680 నంబర్ల విస్తీర్ణంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించినట్లు వివరించారు. మిగతా సర్వే నంబర్లు కోర్టు, భూ వివాదాలు ఉన్న వాటిని రెండో విడుతలో సర్వే చేస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన ద్వారా రైతులకు ఎంతో ప్రయోగం చేకూరుతున్నదన్నారు. పహణీల్లో నంబర్లు, ఖాతానెంబర్లు, భూముల వివరాలు తప్పులు ఉన్న రైతులు ఆయా గ్రామాల్లోని వీఆర్వోలకు సంబంధిత పత్రాలు అందజేయాలని చెప్పారు.

గ్రామసభలు


సోమారం గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ అరుణ

సైదాపూర్: మండలంలోని సోమారం, జాగీర్‌పల్లి, ఎలబోతారం, వెన్కేపల్లి, రాములపల్లి, బొమ్మకల్, పెరుకపల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామసభను సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత గ్రామ సభల తీర్మానాలు, ఆదాయవ్యయాలు, అభివృద్ధి పనులు, ఉపాధిహామీ పనులు, పన్నుల వసూళ్లతో పాటు వివిధ శాఖల పథకాలను వివరించారు. గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓపీ ఆర్‌డీ మహేందర్‌రావు, నాయకులు పంతంగి అరుణ, తొంట రవీందర్, స్వరూప, దొంత సుధాకర్, ఏరుకొండ ఇందిర, బత్తుల సరోజన, గ్రామ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

■ హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్
■ సిబ్బందితో సమావేశం

హుజూరాబాద్ రూరల్: పోలీస్‌లు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలనీ, శాంతి భద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా కృషి చేయాలని హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ సూచించారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆదేశాల మేరకు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలపై స్వయంగా ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేసుకునేలా స్నేహపూర్వకంగా నడుచుకోవాలన్నారు. అనంతరం డిసెంబర్ 31 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన మందు బాబులకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పర సంఘం సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఉప్పర సంఘం నాయకులు

హుజూరాబాద్ రూరల్: ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని కనుకులగిద్ద గ్రామ శ్రీమారుతి సగర(ఉప్పర) సంఘం నాయకులు కోరారు. మంగళవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల ఎన్నికైన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగర ఉప్పరులను బీసీ 'ఏ'లో చేర్చాలన్నారు. అలాగే 50 ఏళ్లు పైబడిన వారిని పింఛన్ అర్హులుగా గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కురిమిండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కురిమిండ్ల రాజు, ఉపాధ్యక్షుడు కానిగంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి కానిగంటి శ్రీనివాస్(కొండాల్) తో పాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

■ తహసీల్దార్ వెంకట్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్: విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలనీ, తద్వారా ఉత్తమ ఫలితాలు వస్తాయని హుజూరాబాద్ తహసీల్దార్ వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బోర్నపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతున్నదనీ, ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదవడం ప్రారంభించాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ రంజిత్, సర్పంచ్ మాసాడి స్వరూప, ఉపాధ్యాయులు శకుంతలాదేవి, మాదవరావు, రవీందర్, కొమురయ్య పాల్గొన్నారు.


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న తహసీల్దార్

గీత కార్మిక సంఘం నేతల పరామర్శ


శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న సంఘం నాయకులు

వీణవంక: మండల కేంద్రానికి చెందిన బొంగోని శ్రీనివాస్ గత నెలలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలవగా, ఆయన కుటుంబాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొంగోని శ్రీనివాస్ మంచానికి పరిమితం కావడంతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికుల సమస్యలు తీర్చి తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కు వీరస్వామి గౌడ్, జిల్లా సెక్రటరీ జనరల్ మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, మండలాధ్యక్షుడు నల్లగోని రాజారాంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

హుజూరాబాద్ రూరల్: పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో, ఆదర్శ పాఠశాల, వాగ్దేవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం నగరపంచాయతీ కమిషనర్ సమ్మయ్య స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్‌లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వచ్ఛతా ప్రార్థన చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సమ్మయ్య

వానరానికి అంత్యక్రియలు

జమ్మికుంట: మండలంలోని రామన్నపల్లి గ్రామ ప్రజలు మానవత్వాన్ని చాటారు. మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో సోమవారం కోతులు సంచరించాయి. ఈ క్రమంలో కొన్ని కుక్కలు కోతులను చూసి తరిమాయి. ఓ వానరాన్ని తీవ్రంగా గాయపరిచాయి. మంగళవారం ఉదయం చనిపోయిన వానరాన్ని చూసిన గ్రామస్తులు చలించిపోయారు. అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామ సర్పంచ్ స్వప్న, కారోబార్ మొగిళి, నాయకులు రవీందర్, రాజేందర్, మల్లయ్య, సుధాకర్, తదితరులు పాడే కట్టారు. భుజాల మీద మోసుకున్నారు. డప్పుచప్పుళ్లతో ముందుకుసాగారు. అంత్యక్రియలు చేశారు. ఓదెలు, రాజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


అంత్యక్రియల్లో గ్రామస్తులు

వడివడిగా.. అభివృద్ధి దిశగా..

- మండలంలో రూ.12.25 కోట్లతో పంచాయతీ కార్యాలయం, చెక్‌డ్యాంలు, వంతెన నిర్మాణాలు పూర్తి
- నేడు ప్రారంభించనున్న మంత్రి ఈటల రాజేందర్



రామక్రిష్ణాపూర్‌లో నిర్మించిన చెక్‌డ్యాం

వీణవంక: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ఏళ్ల తరబడిగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తున్నది. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు భారీగా నిధులు వెచ్చిస్తున్నది. మండలంలో రూ.12.25 కోట్ల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం, చెక్‌డ్యాం, బ్రిడ్జి నిర్మాణాలు పూర్తికాగా, వీణవంక అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నది.

అత్యాధునికంగా జీపీ కార్యాలయ భవనం

వీణవంక నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని రూ.17 లక్షల వ్యయంతో అత్యాధునికంగా 6 గదులతో నిర్మించారు. ఇంతకు ముందు ఉన్న భవనం సుమారు 33 ఏళ్ల క్రితం అప్పటి సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం, దీనికి తోడు జనాభా(5వేల పైచిలుకు) పెరగడంతో ప్రజలకు సేవలు అందించడం ఇబ్బందిగా మారింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజల అవసరాలు గుర్తించి రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ నిధులు మంజూరు చేయగా నూతన భవనం నిర్మించారు. కాగా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రజలకు నేటి నుంచి అందుబాటులోకి రానుంది.

సాగునీటి సమస్యకు 'చెక్'డ్యాంలు

మండలంలో ముఖ్య జీవనాధారమైన వ్యవసాయానికి అవసరమైన సాగునీటిపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు. వర్షం వచ్చినపుడు వాగులో ప్రవహించే నీరు వృథా కాకుండా ఉండేలా వీణవంక, లస్మక్కపల్లి, రామక్రిష్ణాపూర్ గ్రామాల వద్ద రూ.8 కోట్లతో నాలుగు చెక్‌డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం వీటి పనులు పూర్తి కాగా,బీళ్లుగా మారిన భూములు సైతం త్వరలోనే సాగులోకి రానున్నాయి. చెక్‌డ్యాంల వల్ల ఇప్పటికే ఖరీఫ్ సీజన్‌లో రైతులు ప్రయోజనం పొందారు. వీటిని మంత్రి నేడు ప్రారంభించనున్నారు.

రూ.4.8 కోట్లతో వంతెన నిర్మాణం

రామక్రిష్ణాపూర్ నుంచి మండల కేంద్రానికి రావాలంటే మధ్యలో వాగు అడ్డంకిగా మారింది. 80 ఏళ్లుగా ఇదే పరిస్థితితో గ్రామస్తులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి కష్టాలు తీరలేదు. తెలంగాణ సర్కారు ఏర్పడ్డాక రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఇక్కడి ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని వంతెన నిర్మాణానికి రూ.4.8 కోట్ల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం పనులు పూర్తవగా, దీని ద్వారా రామక్రిష్ణాపూర్ గ్రామమే కాక చుట్టూ నాలుగు మండలాల ప్రజల రాకపోకలకు మార్గం సులభతరమైంది. నేడు మంత్రి ఈటల రాజేందర్, తదితరుల చేతుల మీదుగా వంతెన ప్రారంభం కానుండగా, మండల వాసుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనం



వీణవంక -రామక్రిష్ణాపూర్ మధ్య నూతనంగా నిర్మించిన బ్రిడ్జి

రెవెన్యూ అధికారుల నూతన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఆర్డీవో చెన్నయ్య

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ తహసీల్ కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రవికుమార్, తహసీల్దార్లు వెంకట్‌రెడ్డి, బావు సింగ్, రమేశ్, రవీందర్, సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, డీఏవో రాజేశం, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐలు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, ఎల్లగౌడ్, సీడీపీవో శారద, డిప్యూటీ తహసీల్దార్ సందీప్, నాయబ్ తహసీల్దార్ సందీప్, ఆర్‌ఐలు ప్రసాద్, రంజిత్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నియామకంపై టీఆర్ఎస్ సంబురాలు



స్వీట్లు పంచి పెడుతున్న టీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ రూరల్: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి సంఘం నాయకుడు ఎర్రోల్ల శ్రీనివాస్‌ను ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై మంగళవారం టీఆర్ఎస్, విద్యార్థి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, నాయకులు బీమగోని సురేశ్, కొలిపాక శ్రీనివాస్, కొండ గణేశ్, తొగరు భిక్షపతి, టీఆర్ఎస్వీ నాయకులు సుంకనపల్లి రాము, ప్రవీణ్ యాదవ్, మధూకర్‌రెడ్డి, మహిపాల్, తొగరు శివ, బాను, హబీబ్, కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

సైదాపూర్: టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎర్రోళ్ళ శ్రీనివాస్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామకం కావడంపై టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొండ గణేశ్, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోతిరెడ్డి హరీశ్‌రావులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడిని గుర్తించి ఆయనకు చైర్మన్ పదవికి ఎంపిక చేయడంపై వారు సీఎం కేసీఆర్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర వైఖరి సరికాదు

- జమ్మికుంట-హుజూరాబాద్ ఐఎంఏ అధ్యక్షుడు తిరుపతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ అధ్యక్షుడు తిరుపతయ్య

జమ్మికుంట: కేంద్ర ప్రభుత్వం వైఖరి సరైందని కాదనీ, వైద్య రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నదని జమ్మికుంట-హుజూరాబాద్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతయ్య అన్నారు. కేంద్రం ఎంసీఐని తొలగించి దాని స్థానంలో ఎన్ఎంసీని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులు బంద్‌కు పిలుపునివ్వగా, మంగళవారం ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు నిలిపివేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడారు. స్వతంత్ర వైద్య పర్యవేక్షణ సంస్థ ఎంసీఐని తొలగించడాన్ని ఆక్షేపించారు. ఎన్ఎంసీని బిల్లులో పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజానీకానికి వైద్యాన్ని దూరం చేసే బిల్లును పెడుతున్నదని ఆరోపించారు. కేంద్ర తన చేతుల్లో ఉండే సంస్థను ఏర్పాటు చేయడం ఇష్టారాజ్యంగా వ్యవహరించడమేనన్నారు. బిల్లుపై వెనక్కి తగ్గడం వైద్యుల విజయమన్నారు. ఐఎంఏ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

5న వొడితెల విశ్వనాథరావు అంత్యక్రియలు


హుజూరాబాద్ రూరల్: రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోదరుడు ప్రముఖ వైద్యుడు వొడితెల విశ్వనాథరావు సోమవారం అమెరికాలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ నెల 5న అంత్యక్రియలు కాజిపేటలో నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి, సోమారం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. వెన్నంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి, సోమారం గ్రామానికి చెందిన చంద్రయ్య, రాములు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు, సర్పంచులు దొంత సుధాకర్, పంతంగి అరుణరవీందర్, ఎంపీటీసీ భైరి రాజు, నాయకులు కొత్త మల్లారెడ్డి, అబ్బిడి రవీందర్‌రెడ్డి, అనగోని శ్రీనివాస్, భగవాన్‌రెడ్డి, గూళ్ళ విష్ణు, రాకేశ్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

- టీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు పార్టీ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వీణవంక: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పర్యటించనున్నారనీ, దీనిని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గంగారంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ఎల్బాకలో రెడ్డిసంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన, వీణవంకలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, చెక్‌డ్యాంలు, వంతెనల ప్రారంభోత్సవాలు, వల్బాపూర్‌లో డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు మంత్రి చేతుల మీదుగా చేయనున్నట్లు వివరించారు. అనంతరం మండల కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ మాడ సాధవరెడ్డి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాడ గౌతంరెడ్డి, సర్పంచ్ చిన్నాల అయిలయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రమేశ్, నాయకులు ఓరెం లింగయ్య, మూల పుల్లారెడ్డి, డీ రాజు, డీ సమ్మయ్య, అహ్మద్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్యా కళామందిర్ - నెక్కొండ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా - కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K ప్రాజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల - భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివ - కొప్పల్
సవిత - దేసాయి క్యాంప్
అపర్ణ - మాన్వి
ఆనంద్ - దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ - పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక - కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

ఉపాధి 'బాట'లో మోసం

■ గల్ఫ్ ఏజెంట్ నిర్వాకం ■ దుబాయ్‌లో నాగిరెడ్డిపూర్ వాసి అష్టకష్టాలు

గంగాధర రూరల్: ఉపాధి కోసం గల్ఫ్ బాటపట్టిన ఓ యువకుడు నిలువునా మోసపోయాడు.. ఏజెంట్ మాయ మాటలు నమ్మి అడిగినంత సొమ్ము ముట్టజెప్పి ఎడారి దేశానికి చేరి అష్టకష్టాలు పడుతున్నాడు.. సామాజిక మాధ్యమాల్లో తన దీనస్థితిని వెళ్లగక్కి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు..మండలంలోని నాగిరెడ్డిపూర్‌కు చెందిన కోయిల్ల మధు అనే యువకుడు సెప్టెంబర్ 2015 లో దుబాయ్ వెళ్లాడు. ఇందుకు ఏజెంట్‌కు రూ. 1.10 లక్షలు చెల్లించాడు. దుబాయ్‌లో స్టార్ స్ప్రింగ్ క్లీనింగ్ కంపెనీలో పనికి కుదిరాడు. ఇందుకు గానూ 1800 ధరమ్స్(ఇండియన్ కరెన్సీలో రూ. 30 వేలు) జీతం ఇస్తారని ఏజెంట్ చెప్పాడు. నెల తర్వాత కంపెనీ నిర్వాహకులు కేవలం 1000 ధరమ్స్ చేతిలో పెట్టారు. ఇదేంటని అడిగితే దబాయించారు. దీంతో తాను మోసపోయానని గ్రహించాడు. చేసేదేంలేక 1000 ధరమ్స్‌కే పని చేస్తున్నాడు. వసతి, భోజనం ఖర్చులు పోనూ 600 ధరమ్స్ మాత్రమే మిగిలుతున్నాయి.. ఇవి అప్పులకు వడ్డీలు కట్టేందుకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. 15 నెలలు పని చేస్తే 10 నెలల జీతమే ఇచ్చారని, తనకు కంపెనీ గుర్తింపు కార్డు, బీమా చేయించలేదన్నాడు. కడుపునొప్పి రావడంతో చికిత్స చేయించుకొనేందుకు చేతిలో చిల్లిగవ్వలేదని వాపోయాడు. కష్టాలు భరించలేక కంపెనీకి రాజీనామా చేసి పని చేసిన మూ డు నెలల జీతం ఇవ్వమని అడగ్గా, మరో మూడు నెల లు పని చేయాలని లేదంటే 3 వేల ధరమ్స్ చెల్లించాలని బెదిరిస్తున్నారని ఆవేదన వెళ్లగక్కాడు. అంతే కాకుండా దుబాయ్‌లో తన గుర్తింపు కార్డులును లాకున్నారని చెప్పాడు.తినడానికి తిండి లేక తెలిసిన వారి వద్ద డబ్బులు తీసుకొని ఆర్థాకలితో అలమటిస్తున్నాననీ, గది అద్దె చెల్లించకపోవడంతో యజమాని బయటి పంపడంతో రోడ్డుపైనే నిద్రిస్తున్నాని కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయగా దుబాయ్ ఎంబసీలో కలవాలని చెప్పారని, అక్కడికి వెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు. తనను ఆదుకోవాలని సర్కారుకు విన్నవించాడు.



మధుకు కంపెనీ ఇచ్చిన గుర్తింపు కార్డు

మరణదండన!

■ తల్లి చేతిలో సైకో కొడుకు హతం
■ తాగివచ్చి నిత్యం వేధింపులు
■ మాతృమూర్తితోనూ అసభ్యకరంగా ప్రవర్తన
■ తాళ లేక రోకలితో మోది హత్య

మంథని, నమస్తే తెలంగాణ: నవ మాసాలు మోసి, పేగు తెంచి జీవాన్ని ప్రసాదించిన తల్లి.. కొడుకు పెట్టే బాధలు భరించలేక కన్న పేగునే తుంచేసింది. కనీ.. పెంచి.. పెద్ద చేసిన తన కొడుకు సైకోగా మారి వేధిస్తున్నా తట్టుకున్న ఆమె, అసభ్యకరంగా ప్రవర్తించడంతో సహించలేక పోయింది. రోకలితో మోది హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఎరుకల గూడెంలో జరిగింది. రామగుండం ఏసీపీ అపూర్వరావు, మం థని సీఐ నటేశ్ కథనం ప్రకారం.. మంథనిలోని ఎరుకల గూడెంలో నివాసం ఉండే ఈర్నాల లక్ష్మణ్-రేణుక దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కొడుకులు. వీరిలో చిన్నవాడు ఈర్నాల దినేష్ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకునే సమయంలోనే గంజాయి, మద్యానికి బానిసయ్యాడు. వాటిని కొనేందుకు చిన్నాచితకా దొంగతనాలను చేసేవాడు. ఈ క్రమంలో మంథని, ఇతర పోలీస్ స్టేషన్లలో దినేష్‌పై పలు కేసులు సైతం నమోదయ్యాయి. జులాయిగా తిరిగే దినేష్ నిత్యం డబ్బుల కోసం కుటుంబ సభ్యులతో గొడవలకు దిగుతూ వేధించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో గతేడాది తండ్రి లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో దినేష్ ఆగడాలు మరింతగా పెరిగిపోయాయి. నిత్యం మద్యం, గంజాయి సేవించడం.. ఇంటిలో తల్లితో, ఇతర కుటుంబ సభ్యులతో గొడవలకు దిగడం పరిపాటిగా మారింది. సోమవారం రాత్రి సైతం మద్యానికి డబ్బులు కావాలని తల్లితో గొడవ పడ్డ అతడు, డబ్బులు ఇవ్వగానే మూడు మద్యం సీసాలను తెచ్చుకొని తాగాడు. ఆ తర్వాత మరోసారి తల్లితో గొడవకు దిగాడు. ఇంటిలో కూలర్‌ను పగులగొట్టి, ఇతర వస్తువులను ధ్వంసం చేసి చిందరవందరగా పడేశాడు. అనంతరం మద్యం మత్తులో తల్లి రేణుకతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీన్ని సహించని తల్లి ఎంత వారించినా ఆ ప్రయత్నాలను దినేష్ విరమించుకోలేదు. మానవ మృగంగా మీద పడుతున్న కొడుకును పక్కనే ఉన్న రోకలి బండతో తలపై మోదింది. దీంతో దినేష్ అక్కడే కుప్పకూలిపోయాడు. రక్తం మడుగులో పడిపోయిన కొడుకును చూసి ఆ తల్లి గుండెలవిసేలా ఏడ్చింది. విషయాన్ని మంథని పోలీసులకు వివరించింది. దినేష్ సోదరుడు హరీశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం ఉదయం దినేష్ హత్యోదంతం వెలుగుచూడడంతో పట్టణంలోని ప్రజలు తరలివచ్చారు. ఈవిషయం తెలుసుకున్న రామగుండం ఏసీపీ అపూర్వరావు సంఘటన స్థలాన్ని సందర్శించి, విచారణ చేపట్టారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు

గొర్లకాపరి మృతి

సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన గొర్లకాపరి మ్యాకల రాయలింగు (50) మంగళవారం సాయంత్రం అటవీ ప్రాంతంలో మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయలింగు ఉదయం గ్రామ శివారులో గొర్లను మేపేందుకు వెళ్లి సాయంత్రం ఉన్నట్టుండి కిందపడి పోయి మృతి చెందాడు. స్థానికులు అతడి భార్య శంకరమ్మకు, సర్పంచ్ బైరి మల్లేశ్‌యాదవ్‌కు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ రణధీర్ కుమార్, సిబ్బంది చేరుకొని వివరాలు తెలుకున్నారు. రాయలింగు గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు.

అదనపు బాధ్యతలు

మల్యాల : పెగడపల్లి తహసీల్దార్ లక్ష్మారెడ్డికి మల్యాల మండల తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. మల్యాల మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీహరి రెడ్డి డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందడంతో లక్ష్మారెడ్డికి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

టార్పాలిన్ కవర్లు మాయం

ఎలిగేడు : ఖరీఫ్‌లో వరి ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు సివిల్ సప్లయ్ శాఖ ద్వారా ఎలిగేడు మండలానికి సరఫరా చేసిన 50 టార్పాలిన్ కవర్లు మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని టీసెర్ప్ కార్యాలయంలోని ఓ గదిలో వాటిని భద్రపరిచారు. ఆ తర్వాత టీసెర్ప్ అధికారులు, సిబ్బంది సమ్మెలోకి వెళ్లారు. ఈ క్రమంలో కార్యాలయానికి తాళం ఉండగా, గుర్తు తెలియని వ్యక్తులు టార్పాలిన్ కవర్లు భద్రపర్చిన గది వెంటిలేటర్(కిటికి)లో నుంచి గత నెల చివరి వారంలో 50 టార్పాలిన్ కవర్లు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. సివిల్ సప్లయ్ శాఖ మండలానికి 66 టార్పాలిన్ కవర్లు సరఫరా చేయగా, అందులో 50 కవర్లు చోరీకి గురైనట్లు ఏపీఎం గీత గుర్తించారు. ఈ విషయంపై ఇన్‌చార్జి డీఆర్‌డీఓ ప్రేమ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు జూలపల్లి పోలీస్‌స్టేషన్‌లో డిసెంబర్ 22న ఏపీఎం ఫిర్యాదు చేశారు. కాగా, దీనిపై దర్యాప్తు కొనసాగుతున్నది.

ముగ్గురు యువకులపై లైంగికదాడి ఫిర్యాదు

జగిత్యాలక్రైం: ఓ యువతిపై ముగ్గురు యువకులు లైంగికదాడి చేశారంటూ గ్రామస్తుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సీఐ ప్రకాశ్ తెలిపారు. నాలుగు రోజుల క్రితం జగిత్యాల మండలం హస్నాబాద్ శివారుకు యువతీ యువకుడు ఆటోలో వచ్చారనీ, దీన్ని గమనించిన హస్నాబాద్ గ్రామానికి చెందిన బాపురపు వంశీ, నారపల్లి శ్రీనివాస్, కడప రాజు వారిని బెదిరించి యువతిని పొదల్లోకి తీసుకెళ్లి లైంగికదాడి చేశారని హస్నాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశారు. హస్నాబాద్‌కు చెందిన ప్రేమ జంటను బెదిరించి, యువతిపై లైంగికదాడి చేయడంతో యువతి బంధువులు ముగ్గురు యువకులను గ్రామంలో చితకబాదడం జగిత్యాలలో సంచలనం సృష్టించింది. జగిత్యాల శివారులోని రైల్వే లైను, ఎస్సారెస్పీ కాలువ, మామిడి తోటలకు వచ్చే జంటలను బెదిరిస్తూ వారి నుంచి సొమ్ములు, నగలు దోచుకెళ్తున్నారనీ, యువతులపై లైంగికదాడికి పాల్పడుతున్నారనీ, ఇతరులకు చెబితే పరువు పోతుందనే భయంతో ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం ఓ యువతిపై హస్నాబాద్‌కు చెందిన ముగ్గురు యువకులు లైంగికదాడి చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు రావడంతో ఇలాంటి ఘటనలు మరిన్ని వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

ఖని దవాఖానలో సినిమా షూటింగ్


చిత్రంలోని సన్నివేశం

ఫెర్టిలైజర్‌సిటీ: గోదావరిఖనిలోని వంద పడకల దవాఖాన ఆవరణలో అసురం అనే చిత్ర షూటింగ్‌ను మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగం గా హీరోయిన్ మధుశ్రీ ద్విచక్ర వాహనంపై ఆస్పత్రికి వచ్చే సన్నివేశాన్ని చిత్రీకరించారు. దీంతో సినిమా షూటింగ్‌ను చూసేందుకు జనం తరలివచ్చారు. గ్రేట్ బాక్స్ క్రియేషన్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రానికి హీరో శ్రీరాం, హీరోయిన్‌గా మధుశ్రీ, దర్శకత్వం రాజన్ గుహ, నిర్మాతగా సతీశ్, డీఓపీగా నాన్ భాషా వ్యవహరిస్తున్నారు. మరో రెండు రోజు ల పాటు చిత్ర షూటింగ్‌ను నిర్వహించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.



వివాహితపై లైంగిక దాడికి యత్నం

శంకరపట్నం: మండలంలోని ఓ వివాహితపై లైంగిక దాడికి యత్నించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎల్లయ్యగౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఓ వివాహిత మంగళవారం ఇంట్లో ఒంటరిగా ఉంది. అదే గ్రామానికి చెందిన రామగిరి పర్శరాములు (22) ఇంట్లోకి వచ్చి లైంగిక దాడికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

మందు బాబులకు జైలు

కరీంనగర్ క్రైం : తాగి వాహనాలు నడుపుతూ దొరికిన కేసుల్లో మందు బాబులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. నెల్లికుదురుకు చెందిన శివరాత్రి తిరుపతి, సుభాష్‌నగర్‌కు చెందిన కొరిమి శ్రీనివాస్‌లకు 3 రోజులు, నగునూర్‌కు చెందిన నాగిని రాజేశ్‌ఖన్నా, నారాయణపూర్‌కు చెందిన ఈర రఘులకు 2 రోజులు, మానకొండూర్‌కు చెందిన రామగిరి రాజుకు ఒక రోజు జైలు శిక్ష, జరిమానా విధించారు. మరో 13 మందికి జరిమానా రూ.27,800 విధించారు.

ఎగువన తోడేస్తున్నారు!

- ఎస్సారెస్పీ నీటి సరఫరాపై పర్యవేక్షణలోపం
- కాకతీయ కాలువ వెంట మోటార్ల వినియోగం
- అక్కడక్కడా నీటి మళ్లింపు ■ నేటికి దిగువ కాలువలకు చేరని నీరు
- కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల రైతుల్లో ఆందోళన
- ఎమ్మెల్యేలు గంగుల, మనోహర్‌రెడ్డి అప్రమత్తం
- విషయం మంత్రి ఈటల దృష్టికి.. సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి
- ఎవరి వాటా వాళ్లకు వచ్చేలా చూడాలి : కమలాకర్



(కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సర్కారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి సాగుకు నీళ్లు ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే గత డిసెంబర్ 25 నుంచి నీటిని విడుదల చేస్తున్నారు. ఎల్ఎండీ ఎగువన (0-146 కిలోమీటర్ల వరకు) 4లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు వారబందీ పద్ధతిలో ఏప్రిల్ 16 వరకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించి ఆ దిశగా ఏర్పాట్లు చేశారు. ఇందులో ప్రధానమైంది కాకతీయ కాలువ. ఈ కాలువ ద్వారా నిజామాబాద్, జగిత్యాల జిల్లాలతోపాటు దిగువన ఉన్న కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లోని ఆయకట్టుకు నీరు వెళ్లాల్సి ఉన్నది. కాకతీయ కాలువ సామర్థ్యం 8వేల క్యూసెక్కులు అయినా పలు పరిస్థితులను పరిగణలోకి తీసుకొని 5,500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అయితే వదులుతున్న నీటిని ఎగువన ఉన్న నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో ఎక్కడిక్కడ మోటార్లు పెట్టి నీటిని తోడేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో ఏకంగా కాకతీయ కాలువలోని నీళ్లను భారీ మొత్తంలో మళ్లిస్తున్నారు. దీని వల్ల దిగువకు నీరు రావడం లేదు. దీంతో పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ 25న నీటిని విడుదల చేసినా, నేటికి చివరి కాలువలకు రాలేదు. అలాగే, వచ్చిన చోట్ల చాలా తక్కువగా నీరు రావడంతో ఏమి చేయలేని పరిస్థితి. ఇప్పటికే చొప్పదండిలో రైతులు నీటికోసం ధర్నా చేశారు.

అప్రమత్తమైన ఎమ్మెల్యేలు..

పరిస్థితిని గుర్తించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అప్రమత్తమయ్యారు. రెండు రోజులుగా అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని వివరించినా, నీరు ఆశించిన మేరకు రావడం లేదు. దీంతో మంగళవారం కూడా ప్రాజెక్టు అధికారులతో మాట్లాడారు. అయినా ఆశించిన ప్రయోజనం కనిపించడం లేదన్న ఉద్దేశంతో విషయాన్ని జిల్లా మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నీటిని ఇస్తున్నా, క్రమ పద్ధతిలో చివరి వరకు నీరు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనీ, ప్రధానంగా నిర్వహణ, ఆజమాయిషీ లోపం ఉందని వివరించారు. దీనికి అడ్డుకట్ట వేయాలని, నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లుగా ఎమ్మెల్యేలు తెలిపారు. అంతేకాదు, దీనిపై దిగువన ఉన్న ఎమ్మెల్యేలు, ప్రాజెక్టు అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లుగా తెలిపారు.

ఎవరి నీళ్లు వారికి ఇవ్వాల్సిందే : గంగుల

రైతు ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సారెస్పీ నీటిని కొంత మంది దుర్వినియోగం చేస్తున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం రాత్రి 'నమస్తే తెలంగాణ'తో ఆయన మాట్లాడారు. నీటి చౌర్యం జరగకుండా ఉండేందుకు పోలీసులు, రెవెన్యూ వ్యవస్థను ఉపయోగించుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అన్ని జిల్లాల్లోనూ రైతులున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం ఆయా జిల్లాల వారీగా రావాల్సిన నీటిని కింద వరకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అధికారుల నిర్వహణ లోపం స్పష్టంగా ఉందన్న ఆయన, వెంటనే రైతులందరికీ సముచిత న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందులో భాగంగానే మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

నూతన వరి వంగడాల ప్రదర్శనకు చర్యలు

■ భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు ■ పెద్దపల్లి జిల్లాలో పర్యటన

కాల్వశ్రీరాంపూర్ : రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో నూతన వరివంగడాల ప్రదర్శనలు చేపట్టనున్నట్లు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ భారతీయ వరి పరిశోధనాసంస్థ (ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్తలు డాక్టర్ షేక్ ఎన్‌మీరా, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ జయకుమార్, డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో వారు మంగళవారం పర్యటించారు. గ్రామంలోనే నూతన వరి వంగడాలు తయారు చేస్తున్న కొప్పుల సత్యనారాయణ అనే రైతును కలిసి మాట్లాడారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో భారతీయ వరి పరిశోధనా సంస్థ, క్షేత్ర స్థాయిలో వరి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. యాసంగిలో వాతావరణ మార్పులు, నేల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని, ఒకే రైతు పొలంలో 19రకాల వరి వంగడాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించడానికి ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. అధికదిగుబడితోపాటు చీడపీడలు, నీటి ఎద్దడిని తట్టుకుని, చౌడు భూములకు అనుకూలమైన వివిధ రకాల వరి వంగడాలను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. 105రోజుల నుంచి 135 రోజుల పంట కాలానికి సంబంధించిన వంగడాలపై రైతులు, వ్యవసాయ విత్తనాధికారులు అవగాహన పెంచుకోవడానికి క్షేత్ర ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ 19 రకాల విత్తనాలను కిష్టంపేటకు చెందిన సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో తాను తయారు చేసిన విత్తనాల గురించి శాస్త్రవేత్తలకు వివరించారు. ఈ ప్రదర్శనలకు అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ఫిలిప్పీన్స్ నుంచి సహాయ సహకారాలు అందుతున్నట్లు చెప్పారు.



వరి గొలుసును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఈ నెల 9న ఉపన్యాస పోటీలు

హౌసింగ్‌బోర్డుకాలనీ : జిల్లాలోని ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు 'వృద్ధుల సంరక్షణ-భారతదేశంలో జనాభా మార్పు-సమాజం బాధ్యత, యువత పాత్ర'అనే అంశంపై ఈ నెల 9వ తేదీన ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం శారద తెలిపారు. 9న ఉదయం 11గంటలకు స్థానిక ఫిల్మ్‌భవన్‌లో నిర్వహించే పోటీల్లో గెలుపొందిన వారికి ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్ జారీ చేసిన గుర్తింపు పత్రంతో ఉదయం 9గంటల30 నిమిషాల్లోగా హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 0878-2244332, 9949700037 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఫెడరేషన్ ఏర్పాటు

కమాన్‌చౌరస్తా : జిల్లాకు చెందిన పలువురు ఆర్టీసీ డ్రైవర్లు కలిసి కొత్తగా 'తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్ల ఫెడరేషన్'ను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో మంగళవారం నిర్వహించిన డ్రైవర్ల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు కే రాజయ్య, కరుణాకర్ మాట్లాడుతూ డ్రైవర్లపై పనిభారం మోపొద్దని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యదర్శి కే జంపన్న, కోశాధికారి దిలీప్‌కుమార్, 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి రాజన్న ఆలయంలో

శివదీక్షలు ప్రారంభం

■ 22 వసంత పంచమి రోజున అర్ధమండల శివ దీక్షలు
■ గురుస్వామి వాసాలమర్రి గోపి

వేములవాడ కల్చరల్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి క్షేత్రంలో జనవరి 3 బుధవారం నుంచి మండల శివదీక్షలు ప్రారంభమవుతున్నాయని గురుస్వామి వాసాలమర్రి గోపి వెల్లడించారు. వేములవాడ రాజన్న ఆలయ కళాభవన్‌లో మండల దీక్షలు తీసుకునే శివదీక్షాపరులు ఉదయం పూజా సమయానికి హాజరుకావాలని తెలిపారు. జనవరి 22 సోమవారం వసంత పంచమి రోజున అర్ధ మండల దీక్షలు తీసుకునే శివదీక్షాపరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సమయంలో దాదాపు 300 మంది శివదీక్షాపరులు దీక్షను స్వీకరిస్తారని వారు తెలిపారు.

ప్రైవేట్ దవాఖానల్లో

నిలిచిన ఓపీ సేవలు



జేసీకి వినతిపత్రం సమర్పిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు



నగరంలో మూసి ఉన్న ప్రైవేట్ దవాఖాన

■ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ఐఎంఏ ఒక్కరోజు సమ్మె

కరీంనగర్ హెల్త్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ దవాఖానాల్లో ఓపీ సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జేసీని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, ఆనంద్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ యాక్టును రద్దు చేయడం సమంజసం కాదన్నారు. ఎంసీఐతో సంప్రదించకుండానే నేరుగా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం సరికాదని చెప్పారు. ఎంబీబీఎస్, పీజీ కోర్సులను ప్రవేశ పరీక్షల ద్వారానే భర్తీ చేస్తున్నారని, మరోసారి 'నెక్స్' అనే కొత్త ఎంట్రన్స్‌ను ప్రవేశపెట్టడంతో విద్యార్థులపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల్లోనే విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారని, మరో పరీక్ష నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. హోమియో, ఆయుర్వేద, యునానీ కోర్సుల తర్వాత మరో ఏడాది బ్రిడ్జి కోర్సును ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఏదేమైనా ఎంసీఐతో చర్చించి ఈ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ఒక్కరోజు వైద్య సేవల నిలుపుదలకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వారివెంట డాక్టర్ కిషన్, సాగర్‌రావు, మధుసూదన్‌రావు, తదితరులున్నారు.

మెడికల్ రిప్స్ మద్దతు..

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) చేపట్టిన ఒకరోజు సమ్మెకు మెడికల్ రిప్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని తాము కూడా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యూ) కరీంనగర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కాంతాల సంపత్‌రెడ్డి, జేఎల్ నరసింహారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

మరుగుదొడ్లు వినియోగించుకోవాలి

- గ్రామాల్లో గ్రామసభలు
- అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మానం



తిమ్మాపూర్: మాట్లాడుతున్న సర్పంచ్ స్వరూప

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించుకోవాలని సర్పంచ్ మాతంగి స్వరూప సూచించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జనతో వ్యాధులు ప్రబలుతాయన్నారు. ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాగా తిమ్మాపూర్ నుంచి సుభాష్‌నగర్ వరకు ఉన్న రోడ్డును 35 ఫీట్లకు విస్తరించాలని వార్డు సభ్యులు తీర్మానం చేశారు. గ్రామంలో చర్చి నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ క్రైస్తవులు సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం, వంకాయగూడెం, ముత్తారం, ఇప్పలపల్లె గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలపై సమీక్షించారు. గ్రామాల్లో 3 నెలలకు చెందిన ఆదాయ వ్యయాలను పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, తాగునీరు, విద్యుద్దీపాలు, తదితర అంశాలపై చర్చించారు. పాలకవర్గ సభ్యులు పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. గ్రామసభల్లో సర్పంచులు మోత్కూరి రమాదేవి, గుర్రం లత, పంజాల రాజయ్య, మంద కళ, ఎంపీటీసీ గుర్రం రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు లవా రెడ్డి, రాంమోహన్, ప్రవీన్ కుమార్, వార్డు సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, వీసీఓలు, తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నం: వంకాయగూడెంలో మాట్లాడుతున్న సర్పంచ్ లత

ఈ-పోస్ యంత్రం పని తీరు పరిశీలన



ఈ-పోస్ యంత్రం పనితీరును పరిశీలిస్తున్న ఏఓ

శంకరపట్నం: కేశవపట్నంకు చెందిన మనోహర్ ఎరువుల దుకాణంలో మంగళవారం వ్యవసాయాధికారి ఆర్ శ్రీనివాస్ ఈ-పోస్ యంత్రం ద్వారా ఎరువుల విక్రయాన్ని పరిశీలించారు. రైతులు, ఎరువుల డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి ఇవ్వాలన్నారు.

పన్నులు వసూలు చేయాలి

చిగురుమామిడి: గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ఇంటింటా తిరిగి ఇంటి, ఇతర పన్నులు వసూలు చేసేలా చూడాలని ఎంపీడీఓ ఖాజామొహినొద్దీన్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఈఓపీఆర్డీ శ్రీనివాస్‌స్వామితో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆసరా పింఛన్ మంజూరులో రికార్డులను నెలవారీగా నమోదు చేయాలన్నారు. ఇంటి పన్ను, పింఛన్ లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, కిరణ్‌కుమార్, బీరయ్య, రాజశేఖర్‌రెడ్డి, యశోద, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఖాజామొహినొద్దీన్

మొక్కలను సంరక్షించాలి



మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య

తిమ్మాపూర్ రూరల్: మండలంలో హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆమె ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలో చేపడుతున్న ఉపాధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో నాటిన మొక్కలు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. మొక్కలు ఎండిపోయిన చోట కొత్తవి నాటాలని ఆదేశించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. అలాగే సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తలతో కూడా సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బూడిద ప్రేమలత, ఎంపీడీఓ పవన్‌కుమార్, ఏపీఓ రాధ, ఏఓ మమత, ఎంసీఓ సంతోష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీసీఓలు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు పదోన్నతి



మల్లేశంను అభినందిస్తున్న సీఐలు

మానకొండూర్: మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మొగిలి మల్లేశంకు ఏఎస్ఐగా పదోన్నతి వచ్చింది. మల్లేశంను తిమ్మాపూర్, మానకొండూర్ సీఐలు టీ కరుణాకర్‌రావు, కోటేశ్వర్‌లు మంగళవారం అభినందించి స్టార్, టోపీ అందజేశారు.

ఇంటర్వ్యూలు రేపు

చిగురుమామిడి: హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాల భర్తీకి సెర్ప్ మేనేజ్‌మెంట్ ట్రైనీ ఆధ్వర్యంలో ఈనెల 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్వశక్తి కళాశాలలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని, ఎంపీసీ, బైపీసీ ఉత్తీర్ణులై 20 ఏళ్లలోపు యువతీయువకులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఓటర్‌కార్డు, రెండు ఫొటోలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

గన్నేరువరం రూరల్: మండలంలోని చీమలకుంటపల్లిలో మూడు చెరువుల్లో బుధవారం పూడికతీత పనులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

ఆర్డీఓ, సీఐకి శుభాకాంక్షలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆర్డీఓ రాజాగౌడ్‌ను తిమ్మాపూర్ తహసీల్దార్ జగత్‌సింగ్, నాయబ్ తహసీల్దార్ అశోక్, రెవెన్యూ సిబ్బంది మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తిమ్మాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ కలెక్టర్ ప్రావీణ్యకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన బిల్ల కోటేశ్వర్‌ను మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు అడప శ్రీనివాస్, నాయకులు గుర్రం కిరణ్‌గౌడ్, సతీష్, వనం శివ, విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకులు లక్ష్మణాచారి, రవీంద్రచారి, శ్రీనివాస్, ఏబీవీపీ నాయకుడు రోహిత్‌రెడ్డి, లలితాపూర్ సర్పంచ్ మల్లి కవిత-ఓదెలు యాదవ్, తదితరులున్నారు.



తిమ్మాపూర్: ఆర్డీఓ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది



మానకొండూర్: సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

పశువైద్య శిబిరం



ఆవుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

మానకొండూర్ రూరల్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేయగా జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. మంగళవారం 214 ఆవులు, 345 బర్రెలకు టీకాలు వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఉప సర్పంచ్ అశోక్, ఐఎస్ఏ అభిషేక్‌రెడ్డి, విజయలక్ష్మి, వీఏ నాగేందర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

శంకరపట్నం: మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడికల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ గంట మహిపాల్, ఎస్ఎంసీ చైర్మన్ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

వీర జవాన్లకు ఘన నివాళి

మానకొండూర్: కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన భారత జవాన్లకు మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ వద్ద న్యూ జనరేషన్ పబ్లిక్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎన్‌జీపీఎస్ఓ) స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ కోటేశ్వర్ హాజరై అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాల వేశారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు, స్థానికులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రావణ్, గుర్రం కిరణ్‌గౌడ్, మార్కొండ రమేష్‌పటేల్, శీతాల రాము, పోలీస్ సిబ్బంది తిలక్, శంకర్, రాజు పాల్గొన్నారు.



కొవ్వత్తులతో నివాళులర్పిస్తున్న సీఐ, తదితరులు

క్యాలెండర్ ఆవిష్కరణ

గన్నేరువరం: ఖాసీంపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు యుగేందర్ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పరిశోధనలకు పేటెంట్ అర్హత

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డాక్టర్ యశ్‌పాల్ సింగ్ పరిశోధనల ఫలితంగా ఆవిష్కరించిన నాలుగు వినూత్న ప్రాజెక్టులకు పేటెంట్ హక్కులు పొందే అర్హత సాధించాయని కళాశాల సెక్రెటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. యశ్‌పాల్ రూపొందించిన స్మార్ట్ పెన్‌డ్రైవ్, వేలిముద్రలను గుర్తించే వాస్తవిక ఏటీఎం, మనీ ట్రాన్స్‌ఫర్ బీఎంటీ రీడర్ సిస్టమ్‌లను ఆవిష్కరించి భారత మేథోసంపత్తి హక్కుల కార్యాలయానికి సమర్పించారు. వాటిని అంగీకరించి పేటెంట్ హక్కులు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించారని తెలిపారు. అదే విధంగా నాల్గో పేటెంట్ హక్కుల ఆవిష్కరణలను యశ్‌పాల్ సింగ్, డాక్టర్ గిరిరాజ్ కుమార్‌ప్రజాపతిలు కలసి ఆటోమాటిక్ ఛానెల్ స్విచ్ సిస్టమ్‌ను ఆవిష్కరించి ప్రతిపాదనలు పంపించామని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ యశ్‌పాల్‌సింగ్ 30కిపైగా పరిశధనా పత్రాల ముద్రణ, రెండు అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, పలు ప్రఖ్యాత జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాల సమీక్షకుడుగా అపార అనుభవం గడించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన్ను గిరిరాజ్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు తదిత రులు అభినందించారు.



యశ్‌పాల్‌సింగ్‌ను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో ఉచిత శిక్షణ కోర్సుల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా(సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్)కు చెందిన ఆసక్తి గల వారి నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ దత్తాద్రి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రిఫ్రిజిరేటర్ అండ్ ఏయిర్ కండిషన్ 30రోజులు, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్కింగ్ 45 రోజుల శిక్షణ కోసం పురుషులు దరఖాస్తులు స్వీకరించనున్నామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు వారు ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇస్తామన్నారు. 18–35 సంవత్సరాల మధ్య వయస్సు వారై, తెల్ల రేషన్ కార్డు కలిగి, గ్రామీణ ప్రాంతాలకు చెంది, 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు 10వ తరగతి మెమో, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సులు, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతులు కల్పిస్తామన్నారు. వివరాలకు 994944 8157, 9849411002 లో సంప్రదించాలని కోరారు.

శ్రీ చైతన్యలో క్యాంపస్ డ్రైవ్ రేపు

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఎడ్యూకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎఫ్రానిక్స్ వారిచే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఈనెల 4న గురువారం నిర్వహిస్తున్నట్లు కళాశాలల సెక్రెటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నోలాజికల్ సైన్సెస్‌లలో చివరి సంవత్సరం బీటెక్(సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ) చదువుతున్న విద్యార్థులు అర్హులని కళాశాలల డైరెక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన వారికి వేతనం సంవత్సరానికి రూ.2.50–4 లక్షల వరకు ఉంటుందని, విజయవాడలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని ప్రిన్సిపాళ్లు జీ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసాద్‌రాజు, సీడీసీ కో ఆర్డినేటర్స్ గజ్జెల అశోక్, చంద్రసేనాచారి వెల్లడించారు. ఆసక్తి గలవారు సకాలంలో హాజరుకావాలని కోరారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్-2018'లో విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ కల్చరల్: ఇటీవల నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షన్ 2018'లో భాగంగా పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వాణినికేతన్ పాఠశాల 10వ తరగతికి చెందిన విద్యార్థిని సాదియాఖమర్ ప్రథమ బహుమతి సాధించింది. మేయర్ సర్ధార్ రవీందర్‌సింగ్, కమిషనర్ శశాంక రూ.5వేలు నగదు బహుమతి, ప్రశాంస పత్రాన్ని అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థినిని వాణినికేతన్ విద్యాస సంస్థల చైర్మన్ సీహెచ్ అమోద్య రామారావు, ప్రధానోపాధ్యాయులు నీలకంఠం, వై నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. మున్ముందు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు రేపు

0కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 4న గురువారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల సబ్ జూనియర్ జిల్లా అథ్లెటిక్స్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నందెల్లి మహిపాల్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అండర్–10, 12, 14 సంవత్సరాల విభాగాలకు చెందిన క్రీడాకారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, పాస్‌ఫోర్ట్ సైజు ఫొటోలతో హాజరుకావాలని సూచించారు. ఈ ఎంపిక పో టీల్లో ప్రతిభ చూపిన వారు హైదరాబాద్‌లో ఈ నెల 8, 9వ తేదీల్లో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ చాంపీయన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపా రు. ఇతర వివరాలకు 9393678899 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

19న సీఎల్ఐసీ ప్రవేశ పరీక్ష

హౌసింగ్‌బోర్డుకాలనీ: ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ఇన్ లైబ్రరీ ఆండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(సీఎల్ఐసీ) ప్రవేశ పరీక్ష ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నితిన్, కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆరు నెలల వ్యవధిగల ఈ కోర్సుకు 18లోగా దరఖాస్తు చేసు కోవాల న్నారు. ఇంటర్ విద్యార్థులు అర్హులనీ, డిగ్రీ, పీజీ వారికి ప్రాధాన్యముంటుందన్నారు. 99497 65315, 9866841329లో సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యే శోభకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు మిఠాయి తినిపిస్తున్న ప్రిన్సిపాల్

చొప్పదండి, నమస్తేతెలంగాణ: చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ మంగతాయారు మంగళవారం గంగాధరలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొడిగ శోభను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. అనంతరం కరీంనగర్‌లో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిషనర్ కమలాసన్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే శోభకు చొప్పదండి వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి, టీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ మునిగాల చందు శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులకు ఆట వస్తువుల పంపిణీ

చిగురుమామిడి: మండలకేంద్రంలోని భవితాకేంద్రంలో మంగళవారం హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్యారంబోర్డు, ఆటవస్తువులను ఎంఈఓ విజయలక్ష్మి అందజేశారు. అనంతరం విద్యార్థులతో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి, స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు ధనకూరి సాగర్, సహదేవ్, భవిత కేంద్రం ఉపాధ్యాయులు తిరుపతి, మాధవి తదితరులు ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ




మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగోట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.




తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.



వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి



ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.



సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు



చొప్పదండిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

24 గంటల కరెంటుపై హర్షం

■ సీఎం కేసీఆర్, మంత్రి ఈటల చిత్ర పటాలకు పాలాభిషేకం

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ : వ్యవసాయానికి 24గంటల కరెంటుపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పలుచోట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు మంత్రి ఈటల రాజేందర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్, మంత్రి ఈటల రాజేందర్ చిత్రపటానికి టీఆర్ఎస్, రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం టీఆర్ఎస్ సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వం కూడా చేపట్టలేదని తెలిపారు. నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, టీఆర్ఎస్ సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ముత్యంరాజు, చింత శ్రీనివాస్, భీమగోని సురేశ్, సర్పంచ్ మహేందర్‌రెడ్డి, నాయకులు పిట్టల శ్రీనివాస్, కన్నెబోయిన శ్రీనివాస్, రాము, కొండ గణేష్, మొలుగూరి ప్రభాకర్, రాంశంకర్‌గౌడ్ తదితరులున్నారు.

చొప్పదండి, నమస్తేతెలంగాణ : స్థానిక తెలంగాణ చౌరస్తావద్ద మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గడ్డం సుమలత ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో వ్యవసాయానికి నిరంతరంగా 24గంటల కరెంటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, నాయకులు లోక రాజేశ్వర్‌రెడ్డి, నలుమాచు రామకృష్ణ, తోట శేషాద్రి, కల్లెం సదాశివరెడ్డి, మంచికట్ల విఠల్, హన్మంతరెడ్డి, కొమురయ్య, గడ్డం మోహన్‌రెడ్డి, భూమయ్య, రైతులు వెల్మ తిరుపతిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, గుడిపాటి నరసింహారెడ్డి, తొంటి ఒదయ్య, కైరి మల్లేశం, కల్లెం లచ్చిరెడ్డి, ఒరుగల శేఖర్, కల్లెం లక్ష్మారెడ్డి, భీరయ్య, చేగంటి రవీందర్, సదానందం పాల్గొన్నారు.





గుమ్మడిలో గూడు!

కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఇంటి ముందు వేలాడదీసిన గుమ్మడి కాయనే ఓ పక్షి గూడుగా మార్చుకున్నది. అందులోనే గుడ్లు పెట్టి, పిల్లలను పొదిగింది. రోజూ ఆహారం అందిస్తూ.. గుమ్మడికాయలోనే పిల్లలను పెంచుతున్నది. మంగళవారం తన పిల్లలకు ఆహారం పెడుతుండగా 'నమస్తే' కెమెరా క్లిక్‌మనిపించింది.

- కొత్తపల్లి

మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు పెంచాలి

■ పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ వినోద్‌కుమార్

కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులకు వేతనాలు పెంచాలని కరీంనగర్ ఎంపీ బీ వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో రూల్ 377 క్రమం నోటీస్ ద్వారా ఈ విషయాన్ని ఎంపీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలల్లో పని చేస్తున్న కార్మికులకు గౌరవ వేతనంగా కేవలం రూ.1000 మాత్రమే చెల్లిస్తున్నారనీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడతోపాటు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్నభోజనం అందించడాన్ని ఎంపీ అభినందించారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారనీ, వారి వేతనం పెంచి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాలని ఎంపీ కోరారు.



పార్లమెంటులో మాట్లాడుతున్న ఎంపీ వినోద్



సీఎం కేసీఆర్‌కు తిరుమల లడ్డూ ప్రసాదం అందజేస్తున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

ముఖ్యమంత్రికి తిరుపతి ప్రసాదం..

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి ప్రసాదం అందజేయడంతోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- కరీంనగర్